స్థాపితము 1926 రిజిస్టర్ నెం. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 16 సంచిక 339 * హైద్రాబాదు 26—12—1963 గురువారం * 4 పేజీలు 7 నయాపైసలు

క్రొత్త టెలిఫోన్ డైరెక్టరీ

హైదరాబాద్, డిసెం 25: ఈనెల అనగా డిసెంబరు 1963 లో ప్రచురింపబడిన హైదరాబాదు టెలిఫోన్ డైరెక్టరీ అత్యాకర్షకంగా వెలువడినది.

ఈ క్రొత్త డైరెక్టరీలో 2 నెలలకు పైగా క్రొత్త కనెక్షనులు టెలిఫోన్ చందాదారులకు ఉపకరించు ఎన్నో ముఖ్యాంశాలు కలవు. ప్రధాన టెలిఫోన్‌లు రాష్ట్ర, కేంద్రప్రభుత్వ కార్యాలయాల టెలిఫోలు, ట్రంకు టెలిఫోన్, ఇంటర్‌నేషనల్ సర్వీస్, స్పెషల్ సర్వీస్‌ల గూర్చి ఉపయోగకరమైన సమాచారం కలదు.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడికాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు

సాంకేతిక విద్యా సౌకర్యాల విస్తరణ అవశ్యకత

అందరికీ సమాన అవకాశాలు లభించాలని ప్రధాని ప్రకటన

బొంబాయి, డిసెం 25

మన దేశంలో సాంకేతిక విద్యా బోధనకై సౌకర్యాల వెంపొందించవలసి ఉన్నదని ప్రధాని నెహ్రూ ఇక్కడ పేర్కొన్నారు.

మహాత్మా పూలేశాస్త్రీక విద్యాలయ(పాలిటెక్నిక్) నూతనభవనానికి ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ నెహ్రూ మనదేశంలో నిరుద్యోగులసంఖ్య అధికంగా ఉన్న మాట వాస్తవమే నని ఇప్పుడు మనకు నిపుణులగు పనివారల అవసరం పెరుగుతున్నదనివివరించారు. సమాజంలోని అన్నివర్గాలవారికి సాంకేతిక విద్యాసౌకర్యాల లభింపచేసిన సాంకేతిక నిపుణులు మరియు పనివాళ్ల కొరత తీరగలదని. నేడు సమాజంలో సాంకేతిక విద్యాసౌకర్యాలు లభించనివారు చాలామంది ఉన్నారని ప్రధానిఅన్నారు.

పూర్వంవలె తరగతులు, కులాలగుర్తింపులాభం అంతరిస్తున్నదని అందరికి సమానఅవకాశాల కల్పించేరోజులు త్వరలో రాగలవని ప్రధాని ప్రకటించారు.

ప్రధాని ఈ సందర్భంగా పూలే మహాత్ముని పటాన్ని ఆవిష్కరించారు.

చతుర్థ ప్రణాళికా రచనకు ఆర్థిక మంత్రి టి.టి.కె. సూచనలు

ప్రస్తుత ప్రణాళికా విధానంలో వైఫల్యాలూ, లోపాలూ ఉన్నాయని ఒప్పుకోలు

బొంబాయి, డిసెంబర్ 25

భారత దేశంలో ఇంతవరకు అవలంబించిన ప్రణాళికా పద్ధతులు మౌలికంగా సక్రమమైనవని పేర్కొంటూ, నిరాశ చెందడానికిగానీ లేదా ఏ పరిస్థితిదృష్ట్యా ప్రయత్నాల పట్ల ఔదాసీన్యం వహించడానికిగానీ వీలులేదని కేంద్రార్థికమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి నేడిక్కడ ఉద్ఘాటించారు.

"భవిష్యత్తు పట్ల నేను ఆశాభావంతో ఉన్నాను" అన్నారాయన.

భారత ఆర్థిక సంస్థ, భారత వ్యవసాయార్థిక సొసైటి, భారత కార్మికార్థిక సొసైటీల సమష్టి వార్షికసమావేశాలకు బొంబాయిలోఆయనప్రారంభోత్సవం చేశారు.

సవరించుకోవలసిన కొన్నిలోపాలూ వైఫల్యాలూ ప్రణాళికలోఉన్నాయని శ్రీ కృష్ణమాచారి అంగీకరించారు.

ప్రణాళికావిధానంలోనూ, అమలులోనూ ఆయన పెక్కు మార్పులు సూచించారు. చతుర్థ ప్రణాళికను రూపొందించేటప్పుడు వాటినిపరిశీలించవలసినదిగా తాము భావిస్తున్నామని టి. టి. కె. పేర్కొన్నారు.

టి. టి. కె. సూచించిన మార్పులు: ప్రణాళిక ప్రధానముగా ఆదాయాన్ని దృష్టిలోఉంచుకునివినియోగందృష్ట్యా కాదు) వ్యవస్థీకరించవలసిఉంది. ప్రణాళికలో పెట్టుబడి ప్రధానాంశం కాగలదు.

రెండవది: పెట్టుబడి పెట్టినట్టి లేదా పెట్టునట్టిచాటిని సమన్వయపర్చే సమస్యలకూ, మరియు నిర్దిష్టంగా వాటి నుండి అధిక ఫలితాలు ఆర్జించేవిషయాలపై చతుర్థ ప్రణాళిక తొలి దశలలో అత్యధిక శ్రద్ధ వైకొనాల్సి ఉంటుంది.

మూడవది: ప్రణాళికాబద్ధమయిన ఆర్థిక వ్యవస్థను అభివృద్ధిచేసే ప్రయత్నాలలో అట్టి పరిణామాలపై సాంఘిక ప్రభావాలు కొంతవరకు విస్మరింపబడ్డాయి. "ఈ జాడ్యాన్నిమనం తొలగించుకోవలసిన సమయంవచ్చింది" అన్నారాయన. ఆర్థిక శాస్త్రవేత్తలకు ఎంతగా సంబంధించిఉందో, ప్రణాళిక భవిష్యత్తులో సమాజ శాస్త్రవేత్తలకూ అంతే సంబంధం కలిగి వుండవలసి ఉంటుంది. సామాజిక న్యాయమూ, మరియు సమానత్వానికి చెందినప్రధాన లక్ష్యాలను సాధించేందుకు ఇంతవరకు ఆధారపడుతున్న వివిధ విధానాలపైనే కాకుండా చతుర్థ ప్రణాళికలో "ఇతర క్రొత్త విధానాలపైనకూడా విశ్వాసం ఉంచవలసి ఉంటుంది.

నాల్గవది: ఎగుమతుల పెంపుదల మరియు దిగుమతులకు సంబంధించిన రంగాల్లో యింతవరకు దేశంయొక్క శక్తిసామర్థ్యాలూ, వనరులూ విస్తృతప్రాతిపదికపై విస్తరించి వుండవచ్చు. గరిష్ఠ ఫలితాలు పొందేందుకు సమీకృత ప్రయత్నాలు చేయాలని ఆయన గట్టిగా పేర్కొన్నారు.

విదేశ ప్రైవేటు పెట్టుబడికి ప్రోత్సాహం

ఐదవది: విదేశ ప్రైవేటు పెట్టుబడిదారులపట్ల ఇండియా ప్రదర్శిస్తున్న సముచితమైన, ఆతిథ్య మర్యాదలను ఆయన ప్రస్తావించారు. విదేశీ పెట్టుబడిదారులకు ఇంకా యెక్కువ అవకాశాలు యివ్వవలసిన దశ వచ్చిందని తాము భావిస్తున్నామన్నారు. విదేశ ప్రైవేటు పెట్టుబడిదారుల ఆధిపత్యం పెరుగుతుందన్నభయమేమీలేదన్నారు. అంతర్జాతీయ సంస్థల సహాయం

స్నేహపూర్వక మిత్ర దేశాలనుండి, అంతర్జాతీయ సంస్థల నుండి లభిస్తున్న సహాయం గురించి ప్రస్తావిస్తూ, అట్టి సహాయం కొన్ని సంవత్సరాల పాటు ఎక్కువగానే ఉంటుందని చెపుతూ అధి

(చివరిపేజి చూడుడు)

ఆంధ్రలో వరిపంట ఈ ఏడు మెరుగు

నెల్లూరునుండి మద్రాసుకు బియ్యంరవాణాపైగల నిషేధం త్వరలో తొలిగింపు

మద్రాసు, డిసెంబరు 25

క్రొత్తపంట మార్కెటులోనికి వచ్చిన తర్వాత, 1964 జనవరి 15 నుండి నెల్లూరు బియ్యాన్ని మద్రాసుకురవాణా చేయడముపైగల నిషేధాన్ని తమ ప్రభుత్వము తొలగించి వేస్తుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామి రెడ్డి నేడు వెల్లడి చేశారు.

కితం సంవత్సరము కన్నా ఈఏడు ఆంధ్రలో వరిపంట పరిస్థితిబాగా ఉన్నదన్నారు.

శ్రీ రెడ్డి నేడు హైద్రాబాద్ నుండి ఇక్కడికి వచ్చారు. బియ్యం నిల్వలు తగ్గడంవల్ల ఈమధ్య నెల్లూరు జిల్లాలో బియ్యం ధరలు అతిగా పెరిగాయని అందువల్ల మద్రాసుకు నెల్లూరుజిల్లా నుండి బియ్యము రవాణాను తప్పనిసరిగా నిషేధించాల్సి వచ్చినదని పత్రికా ప్రతినిధులకు వివరించారు. ఇప్పుడు ఈ ధరలు కొంత తగ్గినవి. అక్కుర్లు బస్తా రు. 24కు అమ్ముడు పోతున్నది. క్రొత్తపంట మార్కెటులోకి రావడముతో ఈ ధరలు కూడా మరికొంత తగ్గగలదు.

ఇక్కడినుండి శ్రీ బలరామిరెడ్డి త్రివేండ్రంలో జరిగే అటవిశాఖ మంత్రుల సమావేశములో పాల్గొనడానికై వెళ్ళారు.

ఎర్రాకులానికి కేంద్ర రక్షణమంత్రి రాక

ఎర్రాకుల, డిసెం 25

కొచ్చిన్‌లోని నౌకానిర్మాణ కర్మాగారాల పరిశీలనకు కేంద్రరక్షణ మంత్రి వై. బి. చ్యవన్ మద్రాస్ నుండి ఇక్కడికి వచ్చారు. వీరు రెండు రోజులు ఇచ్చట గడుపుతారు.

శ్రీ చ్యవన్‌కు కమడోర్ ఇన్‌చార్జి కొచ్చిన్ జి. ఎస్. కపూర్, ఎర్రాకులం కలక్టరు పి. సి. గోపాలన్ నాయరు, ఎర్రాకులం జిల్లాకాంగ్రెస్ కమిటి అధ్యక్షులు ఎ. వి. జోసెఫ్ తదితరులు స్వాగతం చెప్పారు.

ఎమ్. యెడ్. ఉపాధ్యాయులకు రావాల్సిన ఇంక్రిమెంట్లు

పరిశీలించుటకు ప్రభుత్వఉత్తర్వు

హైద్రాబాద్, డిసె 25

ఎమ్. యెడ్. ఉపాధ్యాయులకు వారి గరిష్ఠ స్కేలుపై ఇవ్వవలసిన మూడు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని ఆ విధంగా ఇవ్వని వారికి ఇచ్చేవిషయమై ప్రభుత్వం పరిశీలించుటకు రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వుల జారీచేసింది. ఇట్టి ఉపాధ్యాలకు రావలసిన బకాయిల విషయముగూడాప్రభుత్వంపరిశీలించగలదు 1-7-59 నుండి ఎమ్. ఎడ్. ఉపాధ్యాయులకు మూడు అడ్వాన్సు ఇంక్రిమెంట్లు మంజూరుచేసింది. కాని స్కేలులో గరిష్ఠస్థాయిని అందుకున్నవారికి ఈ ఉత్తర్వువల్ల ప్రయోజనము కలుగలేదు.

ప్రభుత్వం నేడుచేసిన స్పష్టీకరణను అనుసరించి మూడు ఇంక్రిమెంట్లకు అర్హతకలిగి జూనియర్ కానందుకు ఒక ఇంక్రిమెంట్ అవబడినవారికి మార్జిమం పైరెండు ఇంక్రిమెంట్లు ఇవ్వబడుతాయి.

"నేర్చుకోడానికి భారత దేశానికి వెళ్ళుతున్నాం"

బ్రిటిషు హాకీఆటగాండ్ర వైఖరి

న్యూఢిల్లీ, డిసెం 25

"నేర్చుకుడామని వెళుతున్నాం భారత దేశానికి" ఇవి 17 రోజుల పర్యటనకు డిసెంబరు 28 న బొంబాయికి రానున్న బ్రిటిష్ హాకీ ఆటగాండ్ర మాట. స్కాట్లాండ్ తరపున 16 సార్లు ఆడిన పీటర్ కొల్ విల్ ఉత్సాహం ఇట్లా ఉన్నది: "హాకీ ఆటలో "రాణి" అనదగిన భారత హాకీ జట్టుతో పోటీ ఆట అనుభవం నిజంగా చాలా సంభ్రమం కలిగించుతుంది." ఫార్వర్డుగా ఆడడంలో నిపుణుడు పీటర్ కొల్ విల్ - సరేలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. ఈ ఒక్కసారే నేను హాకీ ఆడేది. భారత దేశంలో పర్యటనలో నేను నేర్చుకునే అంశములను నా విద్యార్థులకు నేర్పుతాను.

బ్రిటిష్ హాకీ మండలి గౌరవకార్యదర్శి శ్రీ ఆర్. సి. టాటర్‌సాల్ ఇట్లా చెప్పినారు: "భారత దేశంలో హాకీ (ఆట) ఆడే శుభ సమయంకోసం ఎదురు చూస్తున్నారు బ్రిటిష్ హాకీ క్రీడా వారులు. ఈ ఆటలో నిష్ణాతులైన వారితో ఆడడం ఏమంత సులభం కాదని తెలుసు మాకు. కానీ, భారత హాకీ సమాఖ్య యీ ఆహ్వానం ద్వారా చేసిన గౌరవమునకు తగిన వారమని నిరూపిస్తాం."

రు. 27 కోట్ల మేరకు ఖాదీ, ఉన్ని, సిల్కు వస్త్రాల ఉత్పత్తి

1964-65లో జరుగనున్నట్లు శ్రీ ధేబర్ వెల్లడి

సర్వోదయపురి, డిసెం 25

ఉన్ని, సిల్కుతోసహా ఖాదీ 27 కోట్ల రూపాయల విలువ మేరకు 1964-65 వ సంవత్సర కాలంలో ఉత్పత్తి అవుతుందని ఖాదీ మరియు గ్రామపరిశ్రమల కమిషన్ అధ్యక్షుడు శ్రీయు.ఎన్. ధేబర్ నేడిక్కడ తెలిపారు. అదే కాలపరిమితిలో 40 కోట్ల రూపాయల విలువమేరకు గ్రామపరిశ్రమలు ఉత్పత్తి చేయగలరని ఆశించబడుతుందని ఆయన అన్నారు.

ఇక్కడ జరుగుతున్న అఖిల భారత ఖాదీ కార్యకర్తల సమావేశం సందర్భంగా ఖాదీ గ్రామపరిశ్రమలబోర్డుకు సమర్పించిన నివేదికలో శ్రీ ధేబర్ పై విషయం తెలియజేశారు.

ఈ బోర్డు మరియు అనుబంధ సంస్థలతో సంప్రదించి, ఖాదీ మరియు గ్రామపరిశ్రమల ఉత్పత్తులు సేకరించడానికి ఒక పథకం రూపొందించబడిందని శ్రీ ధేబర్ అన్నారు.

ఆ సంస్థలకు నిర్వహణ నిధులు సమకూర్చడానికి ఒక క్రొత్తపద్ధతి ప్రవేశపెట్టబడుతున్నదని కూడా కమిషన్ అధ్యక్షులు వెల్లడించారు. అయితే ఈ నిర్వహణ నిధి పరిమితి ఉత్పత్తితో విలీనమై ఉంటుంది.

కమిషన్ కార్యాలయంలోని ప్రతి విభాగంలోనూ పని భారాన్ని పరిశీలించడానికి ఏకసభ్య సంఘం నియమించడానికి బోర్డు నిర్ణయించిందని శ్రీ ధేబరు అన్నారు.

నిల్వలను తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెల్పారు.

బొంబాయినుండి ఈబోర్డు ప్రధాన కార్యాలయాన్ని బదిలీచేసే ప్రతిపాదనకు స్వస్తిచెప్పబడిందనికూడా ఆయన వెల్లడించారు.

ఇథోపియాకు ఇందిర రాక

అద్దిస్ అబాబా, డిసెం 25

ఇథోపియాలో ఐదు రోజులపాటు అధికార పర్యటన జరుపడానికి శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడికి విచ్చేశారు.

కీన్యా స్వాతంత్ర్యదినోత్సవాలకు హాజరైన భారత ప్రతినిధి వర్గానికి శ్రీమతి గాంధీ నాయకత్వం వహించారు.ఆమెవెంట ఆమె ఇద్దరు కుమారులువిదేశీ వ్యవహారాల ఉపమంత్రి, శ్రీరిసేష్‌సింగు కూడా ఉన్నారు.

ఆమె ఇక్కడికి ప్రధాన మంత్రి సెహ్రూ వ్యక్తిగత ప్రతినిధిగా వచ్చారు.

వేతనాల నుండి పొదుపు ముత్తాల సేకరణ

కార్మికులకు పొదుపుఅలవాట్లు పెంపొందించాలని మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి ఉద్బోధ

హైద్రాబాద్, డిసెం 25

ప్రభుత్వ మరియు ప్రయివేటు రంగంలోగల వివిధ పరిశ్రమల ందలి కార్మిక నాయకులు కార్మికులకు పొదుపుఅవశ్యకతను బోధించి పొదుపు పద్ధతుల అవలంబించేలా చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి సలహా యిచ్చినది. ట్రేడ్ యూనియన్ నాయకుల సమావేశం నిన్న సెక్రటేరియట్‌లోని కమిటీహాలులో జరిగింది.

వెలసరి లంచు వేతనాలలో పొదుపును అవలంబించుటకయి ఉద్దేశింపబడిన స్కీమును అమలు పెట్టులలో కార్మికుల సహకారాన్ని రాబట్టుటకయి ఈ సమావేశం ఏర్పాటు చేయబడినది.

రివెన్యూబోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ. ఎస్. అనంతరామన్ ఈ స్కీము ఆర్డైజర్, ముఖర్జీ లేబర్ కమిషనర్ భారత్ వర్ధన్నా ఈ సమావేశానికి హాజరయినారు.

దాదాపు లక్షకుపైగా కార్మికులు గల 38 పరిశ్రమలకు ఈ స్కీము వర్తిస్తుంది. ఈ 38 పరిశ్రమల్లో పది ప్రభుత్వ రంగంలోనివి మిగతా 28 ప్రయివేటు పరిశ్రమలు. కాని ప్రభుత్వ రంగంలోని 8 పరిశ్రమలు ప్రయివేటు రంగంలోని 16 పరిశ్రమలు ఈ స్కీమును అమలుపరుస్తున్నవి. ఐ.ఎన్.టి. యు. సి. తరపున శ్రీ జి. సంజీవ రెడ్డి,నవాజ్‌ఖాన్,అమర్‌నాథ్ బర్మన్ ఈ సమావేశానికి హాజరుకాగా ఎ ఐ. టి. యు. సి. ను మజ్‌దూర్ సంఘాల నుండి ఎవరూ హాజరు కాలేదు.

ఈ స్కీమువల్ల కలిగే ప్రయోజనాలు ఈ సమావేశంలో చర్చింపబడిన తర్వాత కార్మికులు మరియు యజమానులు కార్మికులు పేరోల్ సేవింగ్స్‌స్కీములో త్వరగా చేరాలనీ ఒకవిజ్ఞప్తి చేయాలని కోరబడినది.

ఆంధ్ర ప్రదేశ్‌లో కేంద్ర ప్రభుత్వపు ఆరు పరిశ్రమలుండగా అందులో ఒక్కటి హిందుస్థాన్ మిస్ యార్డు మాత్రమే ఇందులో 1962లో చేసిన ఈ సంస్థ తాలూకు కార్మికులు దీనిలో 47 మంది మాత్రమే చేరారు, వారు కట్టినది 330 రూపాయలు మాత్రమే.

సికింద్రాబాద్‌లో గల ప్రాగా టూల్స్ కార్పొరేషన్ పొడ్డాఫీసు మరియు హైదరాబాదులోని దాని వర్క్‌షాపులో 1962 ఫిబ్రవరిలో ఈ స్కీము అమలుపరచ బడినది. ఈ సంస్థల కార్మికులు మొత్తం 122మంది చేరారు. వీరు వెలసరికట్టే మొత్తము రు. 1510. 1953లోనే ఈ స్కీము సింగరేణి బెల్లంపల్లి కాలరీస్ లలో ప్రవేశపెట్టబడినది. యజమానులు కార్మికుల వేతనాలనుండి వారు పొదుపుచేస్తామన్న మొత్తాన్ని కోయడానికి కొంతకాలంవరకు ముందుకు రాలేదు. జిల్లాకలక్టరు మరియు నేషనల్ సేవింగ్ ప్రాంతీయ డైరెక్టరు ఈ కాలరీల జనరల్ మేనేజరుకు కార్మికుల వేతనాలనుండి పొదుపు మొత్తాల కోయుమని కోరగా ఆ కోతను ప్రారంభించారు కాని ఈ స్కీములో చేరిన వారి సంఖ్య సింగరేణి కాలరీస్‌లో 15 మాత్రమే.

ఈ మధ్య ఏర్పరచబడిన సింధిరీస్ ఫర్టిలైజర్స్, కెమికల్స్‌లో ఈ స్కీము అమలు పరచుటకు కోరగా సింధిరీ ప్రాజెక్టులో 60 మంది చేరారు-వారు వెలసరి చెల్లించేది రు- 500 ఉంటుంది.

ఇక రాష్ట్ర ప్రభుత్వపు పరిశ్రమలు నిజాంసుగర్ ఫ్యాక్టరీ, గవర్నమెంటు పవర్ అల్కహాల్ ఫ్యాక్టరీ గవర్నమెంటు సెరామిక్ ఫ్యాక్టరీలలో ఈ స్కీము అమలుజరుప బడుతున్నది.

ఈ పై సంస్థల్లో 1958లో ఈస్కీము అమలులోకి వేయబడినది. వేతనాలలో కోతద్వారా పొదుపు చేయించుకునే వారిసంఖ్య బోధన్, నిజాం సాగర్ ఫ్యాక్టరీ దాని హెడ్డాఫీసులో 600, వీరు వెలసరి పొదుపుచేసే డబ్బు రు. 6 వేలు, కామారెడ్డిలోని ప్రభుత్వ పవరు ఆల్కాహాల్ ఫ్యాక్టరీలో పొదుపు దారులు 50 మంది ఉన్నారు- వీరు వెలసరి కట్టే డబ్బు రు. 600. ఇంకా ఈ స్కీములు చేరవలిసిన వారి సంఖ్య చాలాకలదు.

ఈ స్కీము రోడ్ ట్రాన్స్ పోర్టు కార్పొరేషన్, మున్సిపల్ కార్పొరేషన్, ఉస్మానియా విశ్వ విద్యాలయాలలో ప్రవేశ పెట్టబడినది.

ఆజమాబాద్‌లోని వజీర్ సుల్తాన్ పొగాకు ఫ్యాక్టరీ, వరంగల్ లోని ఆజంజాహిమిల్స్, ఘట్కేశ్వరు బ్యాక్ బాండ్ టీ కంపెనీలలో ఈ స్కీము అమలులో లేదు.

వెల్లిమర్ల చిట్టివలసలలో జనపనార పరిశ్రమ కాకినాడలో పెక్సుపైల్ పరిశ్రమ అనంతపురంలోని స్పిన్నింగ్ మిల్లులు, గుంటూరులోని పొగాకు ఫ్యాక్టరీలు రాష్ట్రంలోని యితర ప్రాంతాలలోగల పంచదార మరియు మిల్లులు ఈ స్కీము క్రిందికి వేయబడాలి.

ప్రభుత్వంపై ప్రజలలో పెరుగుతున్న అసంతృప్తి

కారణాల గ్రహించడానికే తమ ప్రయత్నమని ముఖ్యమంత్రి ప్రకటన

గుంటూరు, డిసెం 25

గత పదహారు సంవత్సరాల నుండి కాంగ్రెసు అధికారంలో ఉండకపోతే బాగుండేది కాని అంతకన్నా ప్రజల విశ్వాసాన్ని చూరగొని అధికారాన్ని చేపట్టగలిగిన మరో పార్టీ లేనందువల్ల కాంగ్రెసు అధికారములో ఉన్నదని కేంద్ర మాజీ ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయి ఇక్కడ అభిప్రాయ పడినారు.

ఇక్కడ శ్రీ దేశాయి బహిరంగ సభలో ప్రసంగిస్తూ కాంగ్రెసులో ఐయ టి శత్రువులకన్నలోని శత్రువులు యెక్కువ మంది ఉన్నారని వీరివల్లనే కాంగ్రెస్ సంస్థకు అధిక ఉపద్రవమున్నదని రానున్న రెండు వెలల్లో సత్ఫలితాలు లభించగలవన్నారు.

ఈ సభలో ప్రసంగించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి ప్రజా సంక్షేమ కార్యక్రమాలకయి ప్రభుత్వ లక్షలకొలది ధనాన్ని వ్యయపరుస్తున్నా ప్రభుత్వంపట్ల ప్రజలకు అసంతృప్తి పెరుగుతున్నదని ప్రజలలో ఈ అసంతృప్తి ప్రబలడానికి కారణమేమో తాము తెలుసుకొనడానికి సంకల్పించామని అన్నారు.

తొలుత గుంటూరు జిల్లా సహకార కేంద్రబ్యాంకు భవనానికి మురార్జీ దేశాయి శంకుస్థాపన చేశారు.

డిసెంబరు 21 నుండి ఆరు వెలల కాల పాటు రాష్ట్రములోని సినిమాటు పరిశ్రమ సజోపయోగసర్వీసుగా ప్రభుత్వం ప్రకటించింది.

ఆంధ్ర ప్రాంత రైల్వే

అవసరాలు, సమస్యలు

కేంద్ర రైల్వేల మంత్రి శ్రీ దాసప్ప పరిశీలన

హైద్రాబాద్, డిసెం 25

రైల్వేలమంత్రి శ్రీదాసప్ప బెంగూరు—సికింద్రాబాదు ఎక్స్‌ప్రెస్‌లో నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు.

సెంట్రల్ రైల్వే బొంబాయి జనరల్ మేనేజరు రతన్‌లాల్ సికింద్రాబాదు డివిజనల్ సూపరింటెండెంట్ ఎస్. వై. మనోహరు. ఇతర సీనియరు అధికారులు కలసి ఈ డివిజన్‌కు సంబంధించిన వివిధ సమస్యలను చర్చించారు. ప్రజలతో రైల్వే అధికారుల ప్రవర్తన సౌజన్య పూర్వకంగా ఉండాలని రైళ్లు సరయిన వేళ్ళలో నడవాలని రైల్వే వలహార భోజనశాలల స్థాయి అభివృద్ధి చెందాలని మంత్రి శ్రీదాసప్ప సూచించారు.

ఈ డివిజన్ ప్రమాదాల రికార్డును చూచి పరిస్థితి చాలా మెరుగైనందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రైల్వేల మంత్రి. రైళ్ళ నడిపే స్టాఫ్ భద్రంగా వ్యవహరించి ప్రమాదాలుజరుగకుండా చూడాలని తెలిపారు.

రైల్వేల లోడింగ్ పరిస్థితి బాగానే ఉన్నదని ముందుగా ఎక్కువ సామాగ్రిని రవాణాచేసే ఆదాయాన్ని పెంచాలని శ్రీ దాసప్ప అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో ప్రయాణీకులు మరియు గూడ్సు బండ్ల అవసరాల మంత్రి విచారించి ఈ ప్రాంతం అవసరాలను తీర్చుటకు కృషి చేస్తామన్నారు. హైదరాబాదు నుండి ఢిల్లీ, మద్రాస్‌లకు నేరుగా ప్రయాణం చేసే వారికి ఎక్కువ సౌకర్యాల కల్పించవలెనన్నారు.

జనరల్ మేనేజరు ఈ రైలు రైళ్ళ రవాణా శక్తిని మంత్రికి వివరించారు. లాలాగూడాలోని రైల్వే వర్క్‌షాపు మెట్టుగూడాలోని సిగ్నలు మరియు టెలికమ్యూనికేషన్ వర్క్‌షాపులో జరుగుతున్న పనిని ఈ వర్క్‌షాపుల నిర్వహణను మంత్రి ప్రశంసించారు.

సిగ్నల్ ఇంజనీరింగ్, టెలికమ్యూనికేషన్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ ఎస్.ఎ. శ్రీనివాసన్ తమసంస్థ కార్యకలాపాలను, భవిష్యత్ విస్తరణపథకాలను వివరించారు.

మంత్రి లాలాగూడాలోని రైల్వే అస్పత్రిని సందర్శించారు.

శ్రీ దాసప్ప ఈ పాయంత్రము ఢిల్లీకి వెళ్ళిపోయారు.

అశోక్‌నగరులో మహిళా సాహిత్య మండలి

హైద్రాబాద్, డిసెం 25

అశోకనగరులో (హైద్రాబాదు) ఒక మహిళా సాహిత్యమండలి ఏర్పాటైనది. శ్రీమతి హనీమున్నిసా కన్వీనరుగా నియమింపబడ్డారు. ఆదివారం నాడుమహిళలుఇక్కడసమావేశమైమండలిఏర్పాటు చేసుకున్నారు.

డిసెంబరు 29నాడు ఈ మండలి ప్రారంభోత్సవం. తొలి సమావేశము జరుపుకోవాలనీ, కార్యవర్గం ఎన్నికలు జరుపుకోవాలని నిర్ణయించబడింది.

అదేరోజు కాశ్మీరు విశ్వవిద్యాలయంలో ఉర్దూశాఖాధ్యక్షులు ప్రొఫెసర్ అబ్దుల్ ఖాదిర్ సర్వరీ "కాశ్మీరులో ఉర్దూ స్థానం" అన్న విషయమై మాట్లాడుతారు.

ఇంజన్‌లు ఢీకొని ఇద్దరికి గాయాలు

గుంతకల్లు, డిసెం 25

ఆర్కోణం- రాయచూర్ సెక్షన్‌లోని మామండూరు స్టేషన్ వద్ద ఒక గూడ్సు రైలు వచ్చి లైనుమీద ఉన్న మరో ఇంజనుతో ఢీకొన్న పరిమాదమందుఇద్దరు ఫైర్‌మన్‌లుగాయపడ్డారు. ఈ సంఘటన డిసెంబరు 22న జరిగింది.

ఒరాన్‌కు చౌఎన్‌లే రాక

ఒరాన్, డిసెం 25

అల్జీరియా అధ్యక్షులు అహ్మద్ బెన్ బెలా వెంట చైనీస్ ప్రధాని చౌఎన్ లే అల్జీర్స్‌నుండి ఇక్కడికివచ్చారు.

అల్జీరియాలో చౌఎన్ లే వారం రోజుల పాటు పర్యటిస్తున్నారు. చౌఎన్ లే వెంట చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్ యీ గూడా వచ్చారు.

కీన్యా ఈశాన్యసరిహద్దులో అత్యవసర పరిస్థితి

కీన్యా మంత్రి మండలి నిర్ణయం

నైరోబి, డిసెం. 25

కీన్యా ఈశాన్య ప్రాంతంలో అత్యవసర పరిస్థితి ఏర్పడినటుల కీన్యా ప్రభుత్వం నేడు ప్రకటించింది. ఈ ప్రాంతంలో సోమాలీలు నివసిస్తున్నారు. జోమో కెన్యాటా అధ్యక్షతన సమావేశమైన కీన్యా మంత్రి మండలి ఈ నిర్ణయాన్ని తీసుకున్నది.

కీన్యా పార్లమెంటు ఈ నెల 31 నుండి సమావేశమవుతుంది. సోమాలీతో కీన్యాకుగల సరిహద్దు పొడవునా ఐదు మైళ్ళ నిషేధ ప్రాంతం ఏర్పరచబడుతుందని కీన్యా ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు.

యు. ఎస్. సప్తమ నౌకాదళం

ఎ. ఐ. టి. యు. సి. ఆక్షేపణ

న్యూఢిల్లీ, డిసె 25

హిందూమహాసముద్రంలోకి యు. ఎస్. సప్తమ నౌకాదళాన్ని అమెరికా ప్రభుత్వం పంపనున్నందుకు అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆక్షేపణను తెలిపింది.

ఈ నౌకాదళాన్ని భారత మహాసముద్రంలోకి తరలించడంవల్ల పరోక్ష యుద్ధఉద్రిక్తతలు ఈ ప్రాంతానికి గూడా వ్యాపించగలవని ఎ ఐ టి. యు.సి. పేర్కొన్నది.

పాకిస్తాన్ కేంద్ర శాసనసభ

ఢక్కా, డిసెం 25

నెలరోజులనుండి సమావేశమవుతున్న పాకిస్తాన్ జాతీయ శాసనసభ భారతదేశములో కాశ్మీరు లీనీకరణను గూర్చి చర్చించకుండానే పూర్తిఅయినది.

నేడు పాకిస్తాన్ కేంద్ర శాసనసభ సమావేశం ముగిసింది.

చాంగ్ కైషేక్ సైన్యాల ఆయత్తత

తైపే, డిసెం 25

చైనా నడిగడ్డపై దాడిచేయడానికి తమ సైన్యాలు సర్వసన్నద్ధంగా ఉన్నాయని ఫార్మోజా శాసనసభలో ప్రసంగిస్తూ చాంగ్‌కైషేకు ప్రకటించాడు. చైనా నడిగడ్డ మీదికి తమ సైన్యాలు నడచేరోజు చాలా దూరముగా లేదని అది త్వరలోనే జరుగగలదన్నారు.

ఆంధ్ర కళాకారుల బృందం

బిలాస్‌పూరు, డిసెం 25

ఆంధ్రప్రదేశ్ నుండి ఇక్కడికి వచ్చిన 30 మంది సభ్యుల కళాకారుల బృందం శాస్త్రీయ నృత్యాన్ని మరియు నృత్య, నాటకాలను ప్రదర్శించింది.

అహింసా పద్ధతిపై ప్రజలలో విశ్వాసం సడలిపోయింది

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ ప్రకటన

రాయపూరు, డిసెం 25

హింసాపద్ధతిపై ప్రజలకు విశ్వాసము పోయినమాట వాస్తవమేనని, అయితే వీరికింకా పూర్తిగా అహింసా పద్ధతి పైననే నమ్మకంకుదురలేదని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

సర్వోదయ అతిముఖ్య కార్యమైన శాంతిసేన ప్రజలలో అహింసపై అచంచలమైన విశ్వాసాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

అహింసా సిద్ధాంత వ్యాప్తికి కృషి చేసే విదేశీయులు, చైనాదురాక్రమణ విషయంలో శాంతిసేన స్థానాన్ని దృక్పథాన్ని అపార్థం చేసుకున్నారని శ్రీ జయప్రకాశ్ పేర్కొన్నారు.

శాంతిసేన సామూహిక చర్యలకు నిన్న సర్వోదయ నాయకుడు ప్రారంభోత్సవం జరిపారు.

ప్రధాన మంత్రి ఎవరైనప్పటికీ, దేశంలో సైన్యాన్ని పూర్తిగా రద్దు చేయమనేటట్లుగా భారత దేశములో ప్రజాభిప్రాయాన్ని మార్చడానికి శాంతిసేన కృషిచేయాలని సర్వోదయ నాయకుడు ఉద్బోధించారు.

బోధనా సమర్థతను పెంచేందుకు గ్రంథాల ప్రచురణ

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘకృషి

హైదరాబాదు, డిసెం 25

ఉపాధ్యాయులలో బోధనా సమర్థతను పెంపొందించేందుకు రాష్ట్రోపాధ్యాయ సంఘం అనేక గ్రంథాలను ప్రచురించినది. శ్రీయుతులు యాదగిరిరెడ్డి, వి. నారాయణ, కరన్‌రెడ్డి రచించిన "విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యం సమస్య" ఇటీవల ప్రచురించబడినది. 19 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వయస్సుగల సుమారు రెండంద మంది పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థుల మనస్తత్వాన్ని పూర్తిగా పరిశోధించి వీరు ఈ గ్రంథాన్ని రచించారు.

శాంతిసేన పురోగమనానికి చైనా అభ్యంతరం

తమ నాయకత్వమే కారణమని శ్రీ జయప్రకాశ్ వెల్లడి

రాయపూర్, డిసెం 25

తాను నాయకత్వం వహించినందున చైనాలో శాంతిసేన అడుగుపెట్టడానికి ఆదేశ ప్రభుత్వం అంగీకరించలేదని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నిన్న ఇక్కడ వెల్లడి చేశారు. టిబెట్‌పై చైనా దురాక్రమణ జరిపినదని అన్నందుకు చైనా ప్రభువులకు కోపం వచ్చిందనీ తాను దురాక్రమణ జరిపినదని తాను భావించే మాట వాస్తవమేనని శ్రీ జయప్రకాశ్ అన్నారు. శాంతిసేన భారతదేశంలో చాలా మంచి వాతావరణాన్ని సృష్టించినదని కూడా శ్రీ జయప్రకాశ్ విశదపరిచారు.

పెద్ద ప్రాజెక్టుల నిర్మాణ బాధ్యత

కేంద్రం చేపట్టే సూచనపై ముఖ్యమంత్రి ప్రకటన

కర్నూలు, డిసెంబరు 25

పెద్దతరహా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం బాధ్యత కేంద్రప్రభుత్వం నిర్వహించే విషయం పునః పరిశీలించబడుతుందని తమకు హామీ ఇస్తూ ప్రధానినుండి వర్తమానం వచ్చినదని ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి నిన్న ఇక్కడ ఒకబహిరంగసభలో పేర్కొన్నారు.

ధరల పెరుగుదల సామ్యపుపట్టిక

హైదరాబాదు జిల్లా ఉపాధ్యాయులచే తయారు

హైదరాబాద్, డిసెం 25

నిత్యావసరవస్తువుల ధరలు తారస్థాయిని అందుకున్నవనే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు హైదరాబాదు జిల్లా ఉపాధ్యాయసంఘం ధరల సామ్యపు పట్టికనొకదానిని తయారు చేసింది. వీరు అదనపు కరువు భత్యం కోరుతున్నారు. 1955 నుండి 1958 వరకు కొద్ది వెలగల సరుకులకు 29 శాతం అధిక ధరల సరుకులలో 45 శాతం పెరిగింది. 1958 - 59 యీ పెరుగుదల 50, 28 శాతాలకు హెచ్చింది 1959 - 63 సంవత్సరాలకి చౌకధరల సరుకులకు 7 శాతము మధ్యలైన సరుకుల వెలలో 16 శాతం పెరిగింది.

శోభకృత్ నామ సం॥ పుష్య శు॥ దశమి ఉ 8-26 ఏకాదశి తె 5-37 అశ్విని ప 1-32 ఉ వ 9-50 మొదలు 11-17 వరకు రా వ 10-16 మొదలు 11-43 వరకు (స్థార్తవైకుంఠఏకాదశి) (శాలివాహన శకము: 5-10-1885) 26-12-1968 గురువారము

"లోకేశ నీవు ధర్మ శ్రీ కావలి గాంగ నవతరించుట విద్వల్లోకంబు సెప్పు నమ్మూలాకృతి యెట్లుండునో దయాత్మక మూర్తీ.

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

26 డిసెంబరు 1968

గురు వారము

సాంకేతిక, విజ్ఞాన శాస్త్రాల అభివృద్ధి

—(o)—

కేంద్ర ప్రభుత్వములో కొత్తగా విద్యాశాఖ మంత్రిగా నియమితులయిన తరువాత శ్రీ యమ్.సి. చాగ్లా విదేశాలలో సాంకేతిక, విజ్ఞాన శాస్త్రాలను అధ్యయనముచేయుచున్న భారతీయ విద్యార్థులు స్వదేశానికి తిరిగి వచ్చి, స్వదేశములో పనిచేయడానికి తగిన విధముగా అవసరమైన చర్యలను తీసుకొనగలమని అన్నారు. భారత దేశములో సరియైన ఉద్యోగ అవకాశాలు గాని, సంతృప్తికరమైన ఉద్యోగ పరిస్థితులు గాని లేవన్న కారణముతో చాలమంది భారతీయ విద్యార్థులు విదేశాలలో చదివి విదేశాలలోనే స్థిరపడిపోవడానికి ఉద్దేశించుచున్నట్టు తెలియుచున్నది. నిజముగా యిది చాల విచారకరమైన విషయము. దేశ పునర్నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించబడి, ఆర్థిక అభివృద్ధి కొరకు పలువిధాలైన పథకాలు అమలు చేయబడుచున్న సమయాన విజ్ఞాన శాస్త్రములో, సాంకేతికవిద్యలలో పట్టభద్రులై ఉన్నత విద్యలను అభ్యసించిన వారు దేశములో పనిచేయడానికి యిష్టపడకపోవడము దురదృష్టకరమయిన విషయమని చెప్పకతప్పదు. అయితే ఇందుకుగల కారణాలను గూడ జాగ్రత్తగా పరిశీలించవలసి యున్నది.

కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి శ్రీ యమ్.సి. చాగ్లా యింతకుపూర్వము కొన్ని సంవత్సరాలు అమెరికాలోను, ఇంగ్లండులోను భారత రాయబారిగా పనిచేసినారు. అమెరికా ఇంగ్లండులలో పనిచేసిన సమయమున శ్రీ చాగ్లా ఆ దేశాలలో విద్యను అభ్యసించుచున్న భారతీయ విద్యార్థులతో సన్నిహితమయిన సంబంధాలను కలిగి ఉన్నారు. అందుచేత విదేశాలలోని భారతీయ విద్యార్థుల మనస్తత్వాన్ని శ్రీ యమ్.సి. చాగ్లా చక్కగా, సానుభూతితో అవగాహన చేసుకొనగలిగినారు. విదేశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు స్వదేశములో పనిచేయడానికొరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ఉద్దేశించుచున్న చర్యలలో నిర్బంధము గాని బెదరింపుగాని ఉండదని అనవచ్చును. ఆకర్షణీయమయిన అవకాశాలు, సక్రమమయిన ఉద్యోగ పరిస్థితులు ఉన్నచో విదేశాలయందుఉన్నత విద్యలను అభ్యసించివచ్చే విద్యార్థులు నిశ్చయముగా స్వదేశములోనే పనిచేయగలరు. సక్రమమైన ఉద్యోగ పరిస్థితులు లేనపుడే చిక్కులు యేర్పడగలవు.

ఒకవైపున సాంకేతిక, శాస్త్రీయ విద్యలను అభ్యసించిన వారు కావలసినంతమంది దొరుకడము లేదన్న మాటను వింటున్నాము. కాని మరొకవైపున సాంకేతిక, శాస్త్రీయ విద్యలను అభ్యసించినవారిలో గూడ నిరుద్యోగ బాధలున్న నిదర్శనాలు కనుపించుచున్నవి. గడచినఅక్టోబరులో చైనా దురాక్రమణ జరిగిన నాటినుండి సాంకేతికుల కొరత చాల స్పష్టముగా గోచరమగుచున్నది. కొద్దిరోజుల క్రిందటివరకు మన అభివృద్ధి పథకాల కొరకు తగినంతమంది సాంకేతికులు లేరని అనుకున్నాము. కాని యీరోజు మన రక్షణ బలాల కొరకు గూడ యెందరో సాంకేతికులు అవసరమగుచున్నారు. ఈ అవసరాల దృష్ట్యా యిదివరకు ఉన్నటులు రాజధానీ నగరములో ఒక ఇంజనీరింగు కాలేజి, రెండు, మూడు జిల్లా కేంద్రాలలో రెండు మూడు పాలిటెక్నిక్ కళాశాలలు ఉంటే సరిపోదు. కనీసం ప్రతిజిల్లా కేంద్రానికి సరియైన పరికరాలతో, అధ్యాపకులతో ఒక పాలిటెక్నిక్ కళాశాల, రెండు మూడు జిల్లాలకు ఒకటి చొప్పున ఇంజనీరింగు కళాశాలలను స్థాపించవలసి యుండును. లేకపోయినచో మన రక్షణ కార్యక్రమాలు ప్రణాళికా పథకాలు సాంకేతికులకొరతతో కుంటుపడిపోయే ప్రమాదమున్నది.

టాక్సీరేట్ల వివాదాలు

పరిష్కారమార్గానికై నిబంధనలకు సవరణలు

హైదరాబాద్, డిసెం 25

మోటారు వాహనాల నిబంధనలకు కొన్ని సవరణలు ప్రతిపాదించబడుతున్నాయి.

ఒక సవరణ ప్రకారం ప్రయాణికునికి టాక్సీ డ్రయివరుకు రేటు విషయములో వివాదం ఏర్పడితే దగ్గరిపోలీసు స్టేషనువరకూ టాక్సీని తీసుకుపొమ్మని ప్రయాణికుడు కోరవచ్చు. అక్కడ ఉభయులవాదనలనూ పోలీసుఅధికారి వింటారు. అక్కడ పరిష్కారం కాకపోతే ఉభయుల వాదనలూ చిరునామాలు రికార్డు చేసి ఆపోలీసు అధికారి రీజినల్ ట్రాన్స్‌పోర్టు అథారిటీ కార్యదర్శికి అందజేస్తారు.

ఫిబ్రవరి 1 ననగరములో ఇంజనీరింగ్ కార్మికుల సమావేశం

హైదరాబాద్, డిసెంబర్ 25

ఇంజనీరింగ్, లోహ పనివారల జాతీయ సమాఖ్య సమావేశం ఫిబ్రవరి 1, 2 తేదీలలో హైదరాబాదులో జరుగుతుందని శ్రీ కె. ఎల్. మహేంద్ర తెలియజేశారు. ధరలు, పన్నులు, తగ్గించడం జీవన వ్యయంతో డి. ఏ. విలీనం చేయడం, బోనస్ మున్నగు విషయాలపై దేశవ్యాప్తంగా ఉద్యమం నిర్వహించడానికి బొంబాయిలోసమావేశమైన ఈ ఫెడరేషన్ కార్యవర్గము నిర్ణయించినది. దేశంలో 12 లక్షల మంది ఇంజనీరింగ్ కార్మికులున్నారు. ఇంతవరకు వారికిఒక "వేతనాలబోర్డు" అంటూ ఏర్పాటు కాలేదు.

పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీ

నూతన ప్రతిపక్ష నాయకుని ఎన్నిక

ఢాకా, డిసెం 25

ఇటీవల ప్రతిపక్ష నాయకుని పదవి నుండి రాజీనామాచేసిన సర్దార్ బహదూరు ఖాన్ స్థానంలో పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీ సంయుక్త ప్రతిపక్ష నాయకుడుగా నిన్న యూసుఫ్ ఖటకు ఎన్నుకోబడ్డారు.

ప్రాచ్యపండితుల 26 వ సమ్మేళనం

న్యూఢిల్లీ, డిసెం 25

ప్రాచ్య పండితుల అంతర్జాతీయ కాంగ్రెసు 26 వ సమ్మేళనం జనవరి 4 నుండి 10 వరకు న్యూఢిల్లీలో జరుగుతుంది.

భారీ ఎత్తున బొగ్గు కర్బనీకరణ పరిశ్రమల స్థాపన: కబీర్ హామీ

హైదరాబాద్, డిసెంబర్ 25

భారీ ఎత్తున ఇండియాలో అల్పతాపక్రమ బొగ్గు కర్బనీకరణ పరిశ్రమల సత్వర స్థాపనావశ్యకతను గురించి నిన్న ఇక్కడ ప్రాంతీయ పరిశోధన లేబొరేటరీలో జరిగిన ప్రభుత్వాధికారులు, పారిశ్రామిక వేత్తలు, సాంకేతికజ్ఞుల సమావేశంలో పేర్కొనబడింది.

కేంద్ర పెట్రోలియం మరియు కెమికల్స్ శాఖా మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ అధ్యక్షత వహించారు.

రోజుకు 25 టన్నుల అల్పతాపక్రమ కర్బనీకరణ కర్మాగారం ఇక్కడ లేబొరేటరీలో గత పదేళ్ళబట్టి విజయవంతంగా నిర్వహించబడుతున్నదని డాక్టరు జి. ఎస్. సిధు పేర్కొన్నారు.

విద్యుచ్ఛక్తి మరియు తత్సంబంధమైన ప్రత్యామ్నాయ విధానాల సమస్య భారతదేశానికే కాకుండా, యావత్ప్రపంచానికే ప్రధాన సమస్య అని ప్రొఫెసర్ కబీర్ పేర్కొంటూ, మొత్తం ఇంధనంలో 95 శాతం అవుపేడా, కట్టెలు గృహసీమల్లోనే వినియోగించబడుతున్నట్టు గణాంక వివరాలు తెలుపుతున్నాయనీ, అది భారతీయ ఆర్థిక బడుగుతనాన్ని తెలియచేస్తున్నదనీ అన్నారు. ప్రధానముగా వ్యవసాయ దేశమైన ఇండియాలో పునర్నిర్మాణ ప్రణాళిక వ్యవసాయోత్పత్తి పెంచేదిగా ఉండాలని అన్నారు.

అయితే వ్యవసాయ విషయంలో మనం నిర్ణీత లక్ష్యాన్ని సాధించకుండా వెనుకబడుతున్నామనీ తద్వారా మొత్తం ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటున్నదనీ, పేడ, మరియు కట్టెలను గృహసీమల్లో వాడుకునే బదులు ఎరువుల కోసం వాడుకొంటే, మన వ్యవసాయోత్పత్తి పెంచుకోవచ్చని ప్రొఫెసర్ కబీరు పేర్కొన్నారు.

సాంఘిక వ్యవస్థలోనే మార్పు

అయితే ఒక రకమైన ఇంధనంనుండి మరో రకమైన ఇంధనానికి జరిగే మార్పు సాధారణమైనది కాదనీ, ఎందుకంటే ప్రతి గృహసీమలోనూ అట్టి ఇంధనం వాడుకోబడుతుందికనుక, దాని మార్చిడి సాంఘిక వ్యవస్థలోనే మార్పు తీసుకరాగలదని ప్రొఫెసరు కబీరు ఉద్ఘాటించారు.

ఈ దశలో ప్రత్యామ్నాయ ఇంధనాన్ని సప్లయి చేయడం అల్పతాపక్రమ బొగ్గు కర్బనీకరణ పరిశ్రమకు ముఖ్యం కాగలదన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం తీవ్రంగా మార్పు చెందుతున్నదనీ, తత్కారణంగా వివిధలేబొరేటరీలలో కొనసాగుతున్న పరిశోధనలకు మొన్నెన్నడూ లేనంత వైశిష్ట్యం చేకూరుతున్నదని ప్రొఫెసరు కబీరు అన్నారు.

అమెరికా, బ్రిటన్, చైనా తో కూడా పోల్చిచూస్తే ఇండియాలో పరిశోధనపై జరుగుతున్న పెట్టుబడి చాలా చాలా తక్కువని ఈ సందర్భంలో శ్రీ కబీరు ప్రస్తావించారు.

అల్పతాపక్రమ బొగ్గు కర్బనీకరణపై మహత్తరమైన కృషి సల్పినందుకు మంత్రి ప్రాంతీయ పరిశోధన లేబొరేటరీ అధికారులను అభినందించారు. భారీ ఎత్తున అట్టి కర్మాగారాల స్థాపనకు ఈ పరిశ్రమముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వివిధ జాతీయ పరిశోధనాలయాలు చేసిన ప్రాసెస్సులను వినియోగించుకోవడానికి సాయశక్తులా తన మంత్రిత్వశాఖ సహకరించగలదని ఆయన వాగ్దానం చేశారు.

ఈ లేబొరేటరీలో జరిగిన కృషిని శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనా మండలి డైరెక్టరు జనరల్ డాక్టరు ఎస్. హుసేన్ జహీర్ తెలియజేశారు. భారీ ఎత్తున కర్మాగారాలు నెలకొల్పాలని ఆయన అన్నారు. డాక్టరు ఆర్. వైద్యేశ్వరన్ అతిథులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

బ్యాంకాఫ్ నాగపూర్ కేసు

మహారాష్ట్ర పోలీసులచే ముగ్గురి అరెస్టు

నాగపూర్, డిసెంబరు 25

విదర్భకు చెందిన సేఠ్ నరసింగ్‌దాస్ మోర్, సేఠ్ దుర్గాప్రసాద్ సరాఫ్ అను ఇద్దరు పారిశ్రామిక వేత్తలు మాజీ బ్యాంకాఫ్ నాగపూరు జనరల్ మేనేజరు శ్రీ ఎస్. ఎం. భూత్ నిన్న మహారాష్ట్ర పోలీసులచే నిర్బంధింపబడ్డారు. తర్వాత మేజస్ట్రేటు ముందు నిలుపగా వారిని జెయిలుపై విడుదల చేశారు.

ఇప్పుడు బ్యాంకాఫ్ నాగపూరు, బ్యాంకాఫ్ మహారాష్ట్రలో విలీనము చేయబడింది. రిజర్వు బ్యాంకు అనుమతి లేకుండా బ్యాంకాఫ్ నాగపూరునుండి సేఠ్ నరసింగదాస్, సేఠ్ దుర్గాప్రసాదులు డబ్బు తీసుకున్నారు; ఇందులో మొదటివారు బ్యాంకు అధ్యక్షులు, రెండోవారు డైరెక్టర్లలో ఒకరు.

బిహార్ సోషలిస్టుపార్టీ సమ్మేళనంలో గందరగోళం

చివరకు అధ్యక్షునిచే సమావేశం వాయిదా

పాట్నా, డిసెంబరు 25

బిహారు సోషలిస్టు పార్టీ వార్షిక సమావేశం నిన్న ప్రారంభమైనప్పుడు ఒకరినొకరు ఉద్రేకంతో దూషించుకోడం, కరతాళధ్వనులతో ప్రసంగాల్ని అభ్యంతర పెట్టడం, పిడికిళ్ళు బిగించి బెదిరించుకోడం సంభవించాయి. సభ్యులు కొందరు వాకౌట్లు జరిపారు కూడా.

ప్రతినిధుల సమావేశంలో అధ్యక్ష ఉపన్యాసాన్ని పార్టీ అధ్యక్షుడు శ్రీ ఉపేంద్రనాథవర్మ చదువుతుండగా గందరగోళ పరిస్థితి ఏర్పడింది.

అధ్యక్షునిపైన కార్యవర్గముపైన శ్రీరామచంద్రవసాద్ తెచ్చిన అవిశ్వాస తీర్మానం ముందు పరిశీలించబడాలని ఒకొక్కరే లేచి డిమాండు చేయడం ప్రారంభించారు. సమావేశం నియమబద్ధంగా ఏర్పాటు కాలేదు కాబట్టి వాయిదా వేయబడాలని మరికొందరు డిమాండు చేశారు.

నిరసన పూర్వకంగా దాదాపు 60 మంది వాకౌటు జరిపారు, 15 నిమిషాల తర్వాత మళ్ళీ సమావేశమయ్యారు. అప్పుడు సమావేశ కార్యక్రమాలు మొదలయ్యాయి. అత్యవసర పరిస్థితిని ఉపసంహరించాలని తేబడిన తీర్మానానికిఅనుకూలముగా ప్రసంగాలు చేస్తున్నవారిని అపహాస్యం చేస్తుకొందరు అల్లరి చేశారు.

అవిశ్వాస తీర్మానాన్ని అధ్యక్షుడు తోసి పుచ్చగా గందరగోళం అదుపుమీరి పోయింది. అప్పుడు అధ్యక్షుడు సమావేశాన్ని వాయిదా వేయాల్సి వచ్చింది.

సైనిక శిక్షణ పొందే ఇంజనీయరింగ్ విద్యార్థుల సంఖ్య

వచ్చే సంవత్సరం 80 వేలకు పెరుగుదల

న్యూఢిల్లీ, డిసెంబరు 25

దేశవ్యాప్తముగా ఇంజనీయరింగ్ కళాశాలలలో చదివే విద్యార్థులు సుమారు 13 వేలమంది వచ్చే సంవత్సరము యన్. సి. సి. లో నిర్బంధసైనిక శిక్షణ పొందవున్నారు. వారంతా ఆయాకళాశాలలలో మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం తరగతులలో ఉన్నవారు. యీ తరగతులలో ఉన్న విద్యార్థుల సంఖ్య మొత్తము 30 వేలు కాగా వారిలో 17 వేల మంది అప్పుడే శిక్షణ పొందుతున్నారు.

గత జులై మాసములో ఈశిక్షణను నిర్బంధం చేసినప్పుడు వివిధ సాంకేతిక విభాగాలలో శిక్షణ ఇచ్చే నిమిత్తము తగినంత సామగ్రి అందుబాటులో లేనందున ఈ పథకం విద్యార్థులందరికీ వర్తించబడలేదు. అందువలననే ప్రాథమిక శిక్షణలో మాత్రము అందరూ చేర్పబడినారు.

రామాజిపేటలో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం

కరీంనగర్, డిసెం 25

జగిత్యాలసమితి రామాజిపేటలో గ్రామసహాయకుల శిక్షణ శిబిరానికి, పాఠశాల భవనానికి శాసనసభ్యుడు శ్రీ లక్ష్మీనరసింహారావు ఈ నెల 19వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన ఉత్సవంలో శాసనసభ్యుడు శ్రీ నారాయణరెడ్డి, బి.డి.ఓ శ్రీ జి. రాజేశ్వరరావు, ఆర్. డి. ఓ. శ్రీ కె. రాఘవరెడ్డి తదితరులు ప్రసంగించారు.

నల్గొండ జిల్లా ఉపాధ్యాయ సంఘానికి సొంత భవనం

నల్గొండ, డిసెంబర్ 25

"రాష్ట్రోపాధ్యాయ సంఘ నల్లగొండ జిల్లాశాఖవారు జిల్లా కార్యాలయమునకు గాను రూ. 5000/- లు వెచ్చించి ఒక భవనమును ఖరీదు చేశారు. ఆ భవనమును 9 వ తేదీన రిజిస్టర్ చేయించారు కూడా.

కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలు

ఐదేళ్ళకొకమారు జరుగాలని ప్రతిపాదన

(గోలకొండపత్రిక విలేఖరి)

నిజామాబాద్, డిసెం 25

ఎల్లారెడ్డితాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యస్. లక్ష్మణగౌడు జనవరిలో భువనేశ్వర్‌లో జరుగబోవు కాంగ్రెస్ మహాసభలో కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలు 5 సంవత్సరముల కొకసారి జరుపవలయునని తీర్మానమును ప్రవేశపెట్టబోతున్నటుల మా విలేఖరితో అన్నారు. నిజామాబాద్ నుంచి దాదాపు ఈ మహాసభలకు 20 మంది కాంగ్రెస్ నాయకులు వెళ్ళుచున్నారని తెల్సినది.

బొంబాయికి శ్రీ నెహ్రూ రాక

బొంబాయి, డిసెం 25

ప్రధాని శ్రీ నెహ్రూ రెండు దినాల మకాంపై శాంతినికేతన్ నుండి నేడిక్కడికి వచ్చారు.

శాంతాక్రజ్ విమానాశ్రయంలో మహారాష్ట్ర గవర్నరు శ్రీమతి విజయలక్ష్మీ పండిట్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి.పి. నాయక్, మేయరు శ్రీ ఇ. బందూక్‌వాలా, షరీఫ్ శ్రీ ఎ. బి. నాయరు, గోవా ముఖ్యమంత్రి శ్రీ దయానంద్ బాందోడ్కర్, బొంబాయి పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ బి. ఏ. ఖండీ, మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ అంటాలే ఇతర ఉన్నతాధికారులు శ్రీ నెహ్రూకు స్వాగతమిచ్చారు.

విమానాశ్రయంనుండి శ్రీ నెహ్రూ రాజ్‌భవన్‌కు వెళ్ళారు.

చౌ అల్బేనియా పర్యటనకూడా

తిరానా, డిసెంబర్ 25

ప్రస్తుతం ఆఫ్రికా రాజ్యాల పర్యటనలో ఉన్న చైనా ప్రధాని చౌ ఎన్ లై అల్బేనియాలో స్నేహపర్యటనకు రాగలడని అల్బేనియాలోని అటా వార్తా సంస్థ ప్రకటించింది.

అల్బేనియా ప్రధాని మెహ్మత్ షేహు ఆహ్వానంపై చౌఎన్‌లై అల్బేనియాకు రానున్నాడట. ఐతే తేదీ నిర్ణయం కాలేదు.

కల్వకుర్తి నియోజక వర్గం ఉప ఎన్నిక

పార్టీ టికట్‌కు కాంగ్రెస్ సభ్యుల దరఖాస్తు

కల్వకుర్తి, డిసెం 25

శాసనసభకు ఫిబ్రవరిలో జరుగనున్న ఉపఎన్నికలో పోటీ చేసేందుకు తాకా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. నరసింహదాస్ పార్టీ టికట్ కొరకు దరఖాస్తు పెట్టినట్లు తెలుస్తున్నది. సికింద్రాబాదు వాస్తవ్యులు శ్రీమతి కె. రాజమణి దేవితో సహా మరి ముగ్గురు కూడా పార్టీ టికట్ కొరకు దరఖాస్తు పెట్టారని తెలుస్తున్నది.

టైము చెప్పడంపై రు. 6 వందల ఆదాయం

హైదరాబాదు, డిసెం 25

టైము తెలిపే సర్వీస్‌పై హైదరాబాదు టెలిఫోన్ వారు రోజుకు 6 వందల రూపాయల సంపాదిస్తున్నారు.

హైదరాబాద్ టెలిఫోన్స్ మేనేజర్ ఎస్. బి. కె. రెడ్డి నేడు ఈ విషయాన్ని చెప్పారు. టైము చెప్పమనే టెలిఫోన్ కాల్స్ రోజుకు దాదాపు 16 వేలు వస్తాయట.

నగర కమ్యూనిస్టుల నిరసన సభ

హైదరాబాద్, డిసెం 25

కమ్యూనిస్టు పార్టీ నగర మండలి సమావేశం శ్రీ మోహిద్ సేన్ అధ్యక్షతన జరిగింది. అమెరికా సప్తమ నౌకాదళ కార్యకలాపాలను హిందూ మహాసముద్రానికి విస్తృత పరచడానికి సంబంధించిన ప్రతిపాదనను వీరు నిరసించారు.

యేకోలు పంచాయతి రద్దు

నెల్లూరు, డిసెం 25

సూళ్ళూరుపేట తాలూకాలోని యేకోలు పంచాయత్‌ను ఒక ఏడాది పాటు రద్దు చేయాలని నెల్లూరు జిల్లా కలెక్టరు ఉత్తర్వు చేశారు. ఈ పంచాయత్ కార్యకలాపాలపై విచారణ జరిగింది. జనవరి 1 నుండి పంచాయత్ రద్దు ఉత్తర్వు అమల్లోకి వస్తుంది.

70 ఏండ్ల క్రితం నేడు జన్మించిన మావో ఎవరు?

ప్రజాస్వామ్యం కేంద్రీకృత వ్యవస్థల ద్వారా చైనా కమ్యూనిస్టు పార్టీ చేసే నిర్ణయాలు ప్రజాభిప్రాయానికి ప్రాతినిధ్యం వహిస్తాయనీ, అది "ప్రజల నుంచి ప్రజలకు" అన్న మావో సిద్ధాంతమని గొప్పలు చెప్పుకుంటున్నారు. చైనా నుంచి శరణార్థులుగా వచ్చిన ముగ్గురిని మావో నేటుంగును గురించి ఎప్పుడైనా విన్నారా అని యిటీవల ప్రశ్నించడం జరిగింది.

వారి సమాధానాలు అనేక ఇతర విషయాలను బయట పెట్టడముతో పాటు, చైనాలోని పథకాలకు సిద్ధాంతాలు నూరిపోసే పద్ధతి ఎంత నిరుపయోగకరంగా వున్నదో కూడా బయటపడింది.

ఆ ముగ్గురిలో 43 ఏళ్ళ వయస్సు గల ఒక రైతు శ్రీ యిలా చెప్పింది: "మా అబ్బాయి ఒకసారి వీధిగోడ మీద అంటించిన మావో బొమ్మగల పోస్టరు చూపించి అతనే మావో నేటుంగు అని చూపించాడు." కూలి పని చేసుకునే 45 ఏళ్ళ వయస్సు గల మరో శరణార్థి చెప్పిన సమాధానానికి మావో చిరాకుతో నలగోక్కోవలసి వుంది. ఆయన ఇలా అన్నాడు: "తండ్రి తన పిల్లలను చూచుకున్నట్లు మావో తన ప్రజలను పాలిస్తాడు. నిజానికి అతను తండ్రి వంటి వాడైతే తన పిల్లలకు చాలినంత తిండి లేదని గుర్తించకుండా ఎల్లా వుంటాడు? కడుపునిండా తిండిపెట్టి చేతి నిండా పనిస్తే ఎంతో బాగుంటుంది. "మూడవశరణార్థి, 36 ఏళ్ళ వయస్సు గల ఓషధిశాస్త్రవేత్త ఇలాఅన్నాడు: "నేను చైనా నుంచి బయట పడ్డాను కాబట్టి మావో మాటలలో నాకు రవ్వంత కూడా నమ్మకం లేదని నిర్భయంగా చెపుతున్నాను."

చైనాలోని కవులు, రచయితలు, నవలా కారులు, కూ కార్టూనులు వేసేవారు, నాయకులు, పత్రికలు, రేడియో విపరీతంగా పొగుడ్తున్న మావోను గురించి ఆ ముగ్గురు అలా చెప్పడం ఆశ్చర్యంగా లేదూ.

మావో నాయకత్వం, ఆయన భావాలు, ఆలోచనలు, ఆయనసిద్ధాంతాలను గురించి చైనా పత్రికలలో ప్రతిరోజూ పొగడ్తలే కనిపిస్తాయి. పీపుల్సు డెయిలీ పత్రికలోని ఒక మచ్చుతునక చూడండి. "ప్రియమైన మావో, నువ్వూ, చైనా కమ్యూనిస్టు పార్టీ అహర్నిశలూపోరాడి మాకు స్వాతంత్ర్యాన్ని ప్రసాదించి మాకు వెలుగు చూపారు. మీరు చైనా ప్రజల రక్షకులు."

నవచైనా వార్తా సంస్థ విడుదల చేసే వార్తలను 40 రోజులు పరిశీలించగా, ఆ వార్తలలో మావో పేరు వెయ్యిసార్లు వచ్చింది. పొగడ్తలకు ఉపయోగించిన మకుటాలలో కొన్ని. 1. అధ్యక్షుడు మావో 10 వేల ఏళ్లు వర్ధిల్లు గాక. 2. మనకుకలిగించే మంచి కంతకూ మావోను అభినందించండి. 3. అధ్యక్షుడు మావో జగత్కారుని సూర్యుడు వంటి వాడు. 4 మావో సిద్ధాంతాలు సత్యానికి పర్యాయపదాలు. 5. మావో రచనలు పుష్టి కలవి. అవి లేకపోతే మనలో ఎదుగు పొదుగూ ఉండదు. 6. మావో సిద్ధాంతాలు మార్క్సిజం, లెనినిజంల సమ్మిళితాలు. 7. మావోమేధావంతుడైన రాజకీయ వేత్త, తత్వవేత్త, ఒకటవ తరగతి సైనిక ప్రవీణుడు.

ఇంతేగాక కుటుంబ నియంత్రణ, వాడకందార్లవస్తువులు, వ్యవసాయం, టెక్నుపైల్ ఇంజనీరింగ్, అణుశాస్త్రాలలో ఆయన నిధిట. వైద్యశాస్త్ర నిపుణుడట కూడా.

చైనా గ్రామ ప్రాంతంలోని ఒక ఉద్యోగి క్రామేడ్ వాంగ్‌కు వాన్-లాన్ 13 ప్రక్కన ఉదరకోశ వ్యాధితోబాధపడుతూ, మావో చెప్పిన చిట్కా ఉపయోగించే సరికి రోగము మాయమైందని "చైనాయూత్" అనే పత్రికలో వ్రాశారు. ఇలా విధముగా ఆయన్ను ఆకాశానికెత్తి, వేనోళ్ళ పొగడారు. అన్ని ఉత్తమ లక్షణాలు ఒక్కవ్యక్తిలో ఉన్నాయంటే నమ్మశక్యం కాకుండాఉంది.

మావో జననం 1893 డిసెంబరు 26. ఆయనకు 70 ఏళ్ళు నిండాయి. చిన్న ఉద్యోగిగా జీవితం ప్రారంభించి విప్లవ నాయకుడైనాడు. కొన్నేళ్ళ తర్వాత గ్రంథాలయోద్యోగిగా పనిచేసినప్పుడు చైనాభాషలోకి అనువదించిన కార్ల్ మార్క్సు గ్రంథాలను చదివి కమ్యూనిస్టు అయ్యాడు. ఉక్కుమనిషిగా చైనాను పరిపాలిస్తున్న ఆయన స్వదేశంలో తిరుగుబాటు తలెత్తితే పాశాలానికి అణచి వేస్తాడు తనకు ఎదురు చెప్పిన వారిని కలుపు మొక్కలాగ పరిహారిస్తాడు.

సర్వసాధారణముగా మావోఇతరులకు చెప్పేవి తాను చెయ్యడు. సామ్రాజ్యవాదు లంటే ఆయనకుఎంతమంటో వేరే చెప్పనవసరంలేదు. ఆయన బ్రిటిష్ సిగరెట్లు మాత్రమే కాలుస్తాడు. చైనాలో తయారైన సిగరెట్లు అమావాస్యకో, పూర్ణిమకో కాలుస్తాడు. చైనా సిగరెట్లు చైనా ప్రజలకుగా ఆయనకు కాదు.

ఒకరినే నమ్ముకుంటాలన్న మావో సిద్ధాంతం సందర్భాన్ని బట్టి మారుతూ వచ్చింది. అంతకుపూర్వమే రష్యామీదే ఆధారపడి ఉండేవాడు. రష్యాతో చీల



హైదరాబాద్-ఎ

శుక్ర వారం డిసెంబరు 27

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ, 6-40 ఆం-వా, 6-45 భక్తి రంజని, 6-55 సూక్తి ముక్తావళి ఘరాన్-ఇ-మెరీఫ్, 7-00 తె-వా, 7-15 గాంధీమార్గం (విజయవాడ నుండి 8లే), 7-30 ఎస్.సి. నటరాజన్, 7-20 షేక్ దావూద్:తబ్లా, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గీతాలు, 8-30 కె.ఎస్.ఆర్. బాలకృష్ణశాస్త్రి, 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి 8లే), 12-10 మాధ్యమిక పాఠశాలలకు [ఉర్దూ], 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి 8లే), 1-00 వనితావాణి [విజయవాడనుండి 8లే], 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాదు లివలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ లివలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తాకథనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 వస్తుతాంశం, 6-20 మరాఠీ భాషలకు, 7-00 తె-వా, 7-15 గాంధీ పథ్ (హిందీ), 7-30 హైదరాబాదు లివలె, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 హైదరాబాద్ లివలె, 10-30ఆం-వా, 10-35 హైదరాబాద్ లివలె, 11-00 వాతావరణ సూచన, జనగణమన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

కడప

262.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 6-00 నుండి రా॥ 9-30 వరకు

(హైదరాబాద్ మాత్రమే)

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ. వలె 7-45 ప్రసార సమాప్తి.

[illegible] 60.12 మీ (4990 కిలోసై)

[illegible] 8-00 హైదరాబాదు ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాదు ఎవలె, 12-10 మూలెళ్ళ శేషరావు: వయొలిన్, 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వాతావరణ సూచన, కె.ఎస్. ఆర్. బాలకృష్ణశాస్త్రి, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి 8లే). 8-55 హైదరాబాద్ ఎవలె, 9-15 ఇండియా-చైనా భూతం, 9-25 విరామసంగీతం, 9-30 సంగీతోత్సవము (మద్రాసు నుండి 8లే), 11-00 వాతావరణ సూచన, జనగణమన, ప్రసారసమాప్తి.

హైదరాబాదు-సి

245.9 మీ (1220 కిలోసై)

వివిధభారతి (8లే)

విజయవాడ

357.1 (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తి రంజని (హైదరాబాద్ నుండి 8లే), 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 గాంధీమార్గము, 7-30 వి. లక్ష్మి, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గేయాలు [హైదరాబాద్ నుండి 8లే], 8-30 [హైదరాబాద్ వలె. 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానం. 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 భారతదేశం- చైనా భూతం, 12-20 లలిత సంగీతం. 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి [illegible]

సప్తమ నౌకాదళ సమస్య

ఇండోనీషియా తదితర దేశాలు వ్యతిరేకించినా అమెరికా దృఢ నిర్ణయము

వాషింగ్టన్, డిసెంబరు 25

హిందూ మహాసముద్ర ప్రాంతానికి సప్తమ నౌకాదళము యూనిట్లను పంపే పథకాన్ని ఇండోనీషియా సహా ఒకటి రెండు దేశాలూ వ్యతిరేకించినప్పటికీ అమెరికా అమలు జరిపదలిచింది.

ఇండోనీషియా అధ్యక్షుడు డా॥ సుకర్నో, విదేశాంగమంత్రి డాక్టరు సుబాంద్రియోలు కావించిన ప్రకటనల్ని అమెరికా స్టేటుశాఖ గమనించిందనీ అయితే ఇండోనీషియా ప్రభుత్వం సప్తమ అమెరికా ప్రభుత్వాన్నిరెట్టి వస్తామనుకుంటే అందలేదనీ వాషింగ్టన్ అధికార వర్గాలవారు పేర్కొన్నారు.

అమెరికా సప్తమ నౌకాదళాన్ని హిందూ మహాసముద్ర ప్రాంతాలకు విస్తరించే పథకంతో ఇండోనీషియాకు గాని మలేషియా-ఇండోనీషియా వివాదానికి గాని ఏమీ సంబంధం లేదనికూడా వాషింగ్టన్ వర్గాలవారు చెబుతున్నారు. ఈ విషయమై గతవారము ఇండోనీషియాకు వెళ్ళినప్పుడు అమెరికా కార్యవ్యవహారాల ఉపాధ్యక్షుడు అడ్మిరల్ గ్లాడేరిన్ ఇండోనీషియా అధికారులకు వివరించి చెప్పినట్లుకూడా తెలుపబడుతున్నది.

సప్తమ నౌకాదళాన్ని హిందూ మహాసముద్ర ప్రాంతానికి విస్తరింపజేయడానికి ఇంకా తేదీ నిర్ణయము కాలేదని తెలుస్తున్నది. అయితే జనవరి ఆఖరు వరకూ మాత్రము ఈ నౌకాదళం పంపడం జరుగక పోవచ్చునని తెలుస్తున్నది.

కార్పొరేషన్ చట్టం పరిశీలనకు అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, డిసెంబరు 25

కార్పొరేషన్ చట్టానికి తీసుకరాదల్చే సవరణలను పరిశీలించేందుకు మేయరు శ్రీ బనారసీలాలుగుప్తాతో ఒక అడ్‌హాక్ కమిటీ ఏర్పాటైనది. ఆ కమిటీలోగల 9 మంది సభ్యులు: వేద ప్రకాశ్‌దుసాజ్, రామ్మూర్తి నాయుడు జయాచారి, జగ్జీవన్ ప్రసాద్ జైస్వాల్, దేవేంద్రపురి గోస్వామి, సి. వెంకట్రామారెడ్డి, కె. వి పండరినాథ్, జమీల్ అహ్మద్ ఖాన్, రాసీకుముదినీ దేవి.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టాన్ని సవరించాలన్న శ్రీ నరసింహం రిపోర్టులోని సిఫారసులు ఈ కమిటీ పరిశీలిస్తుంది.

అఖిల భారత మహిళా మహాసభ

జనవరి 1, 2, 3 తేదీలలో

ఢిల్లీలో 32వ వార్షికసమ్మేళనం

న్యూఢిల్లీ, డిసెంబరు 25

అఖిలభారత మహిళా మహాసభ 32వ వార్షిక సమ్మేళనం న్యూఢిల్లీలో జనవరి 1నుండి 3వరకూ జరుగుతుంది. దేశం నలుమూలలనుండి 200 మంది ప్రతినిధులు హాజరు కాగలరని తెలుస్తున్నది.

మహిళా మహాసభ ఢిల్లీశాఖ అధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మీరఘురామ్ విలేఖరులతో మాట్లాడుతూ తెన్యా ప్రధానిసతీమణి జాకోమ్యాటా, ఇరాన్ రాకుమారి, బ్రిటన్, ఇండోనీషియా, ఫిలిప్పీన్‌లు, ఘానాలాండ్, నేపాల్ ప్రతినిధురాండ్రుకూడా ఈ సమావేశానికి హాజరు కానున్నట్లు తెలిపారు.

మహాసభాధ్యక్షురాలు మామూలు బేగం సమ్మేళనానికి అధ్యక్షత వహిస్తారు.

జనవరి 4న ఒక విద్యార్థినీ ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం జరుపుతారు.

స్త్రీల కార్యక్రమం, 1-40హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తాకథనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము భావగారి కబుర్లు, 7-30 సంగీతోత్సవం (మద్రాసు నుండి 8లే). 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 భారత్-చైనాభూతం, 9-25 స్వరలహరి, 9-30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి 8లే), 10-30 ఆం-వా, 10-35 సంగీతోత్సవం (మద్రాసు నుండి 8లే), 11-00 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ-బి

200 మీ (1500 కిలోసై)

వివిధభారతి (8లే)

సైప్రస్ కాల్పుల విరమణ ఒప్పందం

నికోసియా, డిసెం 25

సైప్రస్‌లో గ్రీకులు-టర్కిష్ ప్రజల మధ్య ఈమధ్య చెలరేగిన కలహాలను నిలిపివేస్తూ కుదిరిన ఒప్పందం అనులునకు గ్రీకులు, టర్కిష్ ప్రజలు, తటస్థుల ప్రతినిధులతో కూడిన ఒక కమిటీ అజ్మాయిషీ వహిస్తుంది.

సైప్రస్ అధ్యక్షుడు ఆర్చిబిషప్ మకారియస్ (గ్రీకు), ఉపాధ్యక్షుడు ఫజిల్ కుచక్ [టర్కు]ల సంప్రదింపుల ఫలితముగా ఒప్పందం కుదిరింది. బ్రిటన్, అమెరికన్ దౌత్యప్రతినిధులు చర్చల్లో సాయపడ్డారు.

కాకతీయ కాలేజీ భవనానికి రు.10 లక్షలు మంజూరు

వరంగల్, డిసెం 25

కాకతీయ వైద్యకళాశాల భవనము తొలి అంతస్తు నిర్మాణం పూర్తిచేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయసంఘం పదిలక్షల రూపాయలు మంజూరు చేసింది.

ప్రాంతీయ వైద్యవిద్యా సొసైటి విజ్ఞప్తిని పురస్కరించుకుని ఈ మంజూరు చేయబడ్డది. ప్రాంతీయ సంఘధ్యక్షులు శ్రీ వి. హయగ్రీవాచారి ఈ విషయాన్ని వెల్లడించారు.

ఈ కళాశాలకై తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలంలోఅదనముగా, ఇతోధికముగా ప్రభుత్వం డబ్బు కేటాయించాలని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్నపరిస్థితి దృష్ట్యా, ఈ మహాత్మా గాంధీ స్మారక ఆసుపత్రిలో హాస్పిటల్ సర్జన్లను నియమించాలని ఆయన రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు.

ఈ ఆసుపత్రికి సమస్త అవసరాలు తీర్చి కావలసిన సిబ్బందిని నియామకం చేయాలని అన్నారాయన. ప్రస్తుతం వైద్యవిద్యసొసైటి భరిస్తున్నట్లే క్లినికల్ సిబ్బంది జీతాలను ప్రభుత్వం భరించాలని అయన అన్నారు. ఈ వైద్య కళాశాల భవనాలపై సెంట్రేజ్ వసూళ్లు ప్రభుత్వం మినహాయించాలనీ, తద్వారా కొంతవరకు సొసైటీ ఆర్థిక ఇబ్బందులు తగ్గగలవని ఆయన అన్నారు.

బొంబాయిలో వెయ్యి గుడిసెలు పరశురామ ప్రీతి

బొంబాయి, డిసెం 25

పశ్చిమ బొంబాయిలో గత రాత్రి వోర్లి ప్రాంతమందు వెయ్యి గుడిసెలు పరశురామప్రీతి కావడంవల్ల దాదాపు 2 వేల మంది నిరాశ్రయులయ్యారు. ఒకరికి ఒళ్లు కాలింది.

ఎనిమిది అగ్నినిర్వాపకయంత్రాలు రెండు గంటలు కష్టపడి మంటల నార్పాయి.

అగ్నిప్రమాద కారణం తెలియరాలేదు.

రాజీపేట హిందీ ప్రేమీమండలి

రాజీపేట, డిసెం 25

రాజీపేట హిందీ ప్రేమీమండలి సర్వ సభ్య సమావేశం శ్రీ ఆర్.ఎన్. శర్మ (అసిస్టెంటు ఇంజనీరు సెంట్రల్ రైల్వే రాజీపేట) అధ్యక్షతన జరిగినది. కేంద్ర ప్రభుత్వపనివారలకు హిందీ నేర్పుటకై తరగతులు ఏర్పాటుచేయుటకు తీర్మానింపబడింది.

నూతన సంవత్సరమునకు ఈ క్రింది విధముగా కార్యవర్గము ఎన్నుకొనబడెను: అధ్యక్షులు శ్రీమతి కృష్ణశర్మ, ఉపాధ్యక్షులు శ్రీ చిరంజీవి, కార్యదర్శి శ్రీ అం॥ హనుమయ్య, సహాయక కార్యదర్శులు శ్రీమతి కే. కృష్ణ శ్రీ ఆర్. వెంకటేశ్వర్లు, కోశాధ్యక్షులు శ్రీ మ గ. మోహీ కార్యవర్గ సభ్యులు ప్రభాకరన్, అబ్దుల్ అలీ చంద్రశేఖరన్, శివశంకర్. డా॥ కె. శ్రీనివాస్, మల్లారెడ్డి, పద్మారావు. ఎం.వి. సుబ్బారావు, మల్లపరాశాస్త్రి, జగదీశ్‌ప్రసాద్, శ్రీమతి విజయరావు.

ఈ సందర్భమున శ్రీ యన్. రామచంద్రరావుచే యోగ వ్యాయామ విద్యా ప్రదర్శనము గావింపబడెను.

"ప్రతి భారతీయుడు రెండుభాషలు నేర్చుకోవాలి"

కర్నూలు బహిరంగ సభలో శ్రీ మొరార్జీ ప్రకటన

కర్నూలు, డిసెంబరు 25

కామరాజ్ పథకం ఫలితాలు తెలుసుకోవాలంటే కనీసం రెండు సంవత్సరాలు పడుతుందని మాజీ ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న ఇక్కడ అభిప్రాయపడ్డారు. పరిపాలనను, కాంగ్రెస్ సంస్థను పటిష్టం చేసేందుకై ప్రణాళికలు రూపొందించడంలో నాయకులంతా నిమగ్నులై ఉన్నారని శ్రీ దేశాయ్ ఇక్కడ ఒక బహిరంగ సభలో తెలియజేశారు.

సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

భాషాసమస్యను ప్రస్తావించి, ప్రతి భారతీయుడు కనీసం రెండుభాషలను నేర్చుకొన వలయుననీ, సాధ్యమైనంత త్వరలో, తన మాతృభాషతోపాటు హిందీ నేర్చుకొనవలయునని శ్రీ మొరార్జీ ఉద్బోధించారు.

ప్రజలపై పన్నుల భారం బలవంతముగా రుద్దటం ప్రభుత్వ ఉద్దేశంకాదనీ, ఇది ఎక్కువమంది మాట్లాడే భాషయనీ శాస్త్రీయ సాంకేతిక విద్యలో పెద్దచదువులకు ఇంగ్లీషుపేర్చుకోగడం ఎలాగూ అవసరమనినూకీమంత్రి పేర్కొన్నారు.

వరంగల్లులో సంగీత నాటక సమ్మేళనం

హైదరాబాద్, డిసెం 25

వరంగల్లుజిల్లా సంగీత, నాటక సమ్మేళనంలో హనుమకొండలో డిసెంబరు 21, 22 వ తేదీలలో జరిగింది. మల్కాపురంనుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వరంగల్లునుండి మహబూబియా ఉన్నతపాఠశాల, జనగాం, దేవరుప్పుల నుండి జిల్లా పరిషదున్నత పాఠశాలల బృందాలు యిందులో పాల్గొన్నాయి.

మల్కాపురం ప్రభుత్వోన్నత పాఠశాల ప్రదర్శించిన "నా దేశం" అనే నాటకం మహబూబియా ఉన్నతపాఠశాల ప్రదర్శించిన "కాలమారింది"అనే నాటకం ప్రథమ ద్వితీయ స్థానాలను ఆక్రమించాయి. దేవరుప్పుల జిల్లా పరిషదున్నత పాఠశాల వారు వినిపించిన "ప్రగతి మార్గం"అనే గీయం పోటీలో ఉత్తమమైనదిగా నిర్ణయించబడింది.

వరంగల్లు జిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్బారావు యీ సందర్భంలో ప్రసంగిస్తూ ఈ పథకం గత అయిదు సంవత్సరాల నుండి అమలులో వున్నదనీ, విద్యార్థులు యీ పథకం పూర్తి ఫలితాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు.

శ్రీమతి కె.సుబ్బారావు బహుమతి ప్రదానం చేశారు.

న్యాయనిర్ణేతల కమిటీ సభ్యుడు, అడ్వొకేటు అయిన శ్రీ సురవరం సాంస్కృతిక కార్యక్రమాల ప్రాముఖ్యమునుగురించీ, నటనగురించీమాట్లాడారు. శ్రీ పి. ఆదినారాయణరెడ్డి. శ్రీ సురవరం, శ్రీ ఎమ్. ఎస్. ఆచార్య న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

సాంగ్లీ జిల్లాలో కలరా

86 మంది మృతి

సాంగ్లీ, డిసెం 25

సాంగ్లీ జిల్లాలో ఇటీవల వ్యాపిస్తున్న కలరావ్యాధివల్ల గతవారంలో 86 మంది చనిపోయారు.

ఈవ్యాధి 82 గ్రామాలకు వ్యాపించింది.

6 వ తరగతిలో సరాసరి ప్రవేశం

మరికొంత కాలం అమలులో ఉంచాలని మంత్రికి విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెం 25

విద్యార్థులు ప్రయివేటుగా ఐదవ తరగతి చదివి సరాసరి ఆరవతరగతిలో ప్రవేశంపొందడానికి వీలులేదనిరాష్ట్ర విద్యాశాఖాధికారి కార్యాలయము నుండి వెలువడిన ఉత్తరువులను సవరించవలసినదిగా విద్యాశాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజుకు శాసన సభ్యుడు శ్రీ టి. కె. ఆర్. శర్మ ఒక విజ్ఞప్తి చేశారు.

ప్రయివేటు విద్యార్థులు సరాసరి 6 వ తరగతిలో చేరడానికి 1966-67 విద్యా సంవత్సరంవరకు అవకాశము ఉండగలదని 1961 లోనే రాష్ట్ర విద్యాశాఖాధికారి ఉత్తరువులు జారీ చేసియుండిరి. ఇప్పుడు ఈ పద్ధతిని తొలగిస్తూ వచ్చే సంవత్సరం నుండియే సరాసరి 6 వ తరగతిలో చేరడానికి వీలులేదనే నియమాన్ని పెట్టారు.

జాతీయ అంధ విద్యా శిక్షణ కేంద్రం కృషి

ఏటా 7 లక్షల వ్యయంతో ఇప్పటికి వెయ్యి మందికి ఉన్నత శిక్షణ

డెహ్రాడూన్, డిసెం 25

కేంద్ర విద్యాశాఖ ఆధ్వర్యాన నిర్వహించబడనున్న అంధుల జాతీయ శిక్షణ కేంద్రంలో గత 13 సంవత్సరాలుగా వెయ్యి మంది అంధ పరోపకులకు శిక్షణ ఇవ్వబడింది. వీరిలో 50 మంది స్త్రీలు కూడా ఉన్నారు.

అంధులు పనిచేయడానికి వీలైన పరిశ్రమలకు పనివచ్చేటట్లుగా ఈ జాతీయ కేంద్రపు వర్కుషాపులో నూతనమైన ఇంజనీరింగ్ విజ్ఞానాన్ని, విద్యా వృత్తి పరిజ్ఞానాన్ని అంధులకు కల్పిస్తూ శిక్షణ ఇస్తారు.

ఈ కేంద్రంలో శిక్షణ పొందిన వారు 5 గురు గుడ్డివారికి ఇటీవల ఢిల్లీలోని ఓక్లా పారిశ్రామిక క్షేత్రంలో ఉద్యోగాలిప్పబడ్డాయి.

దేశంలోఉన్న 110 అంధ విద్యా సంస్థలకు అనువుగా బ్రెయిలీ పరికరాలు కూడా ఈ జాతీయ కేంద్రంలో తయారయ్యాయి. ఇక్కడ తయారైన పరికరాలు బ్రిటన్, మలేషియా, పాకిస్తాన్, నేపాల్‌లకు కూడా పంపబడుతున్నాయి.

ఈ జాతీయ అంధ శిక్షణ కేంద్రంలో 35 మంది మహిళలతోపాటు 185 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చేదుకై ఏటా 7 లక్షల వ్యయం అంచనా చేయబడుతున్నది.

ఆశియాలోకెల్ల ఒకేఒక్క బ్రెయిలీ ముద్రణాలయం ఇక్కడ ఉంది. తొమ్మిది భాషల్లో ఏటా 6 వేల గ్రంథాల నిదిముద్రిస్తున్నది. వాల్తేరు ప్రణాళికలో ఈ సంస్థకు అనుబంధంగా డిప్లొమా కోర్సు బోధించే టీచర్ల శిక్షణ పాఠశాలకూడా ఏర్పడబడుతుంది.

ఐదుగురు అమెరికన్ హృద్రోగనిపుణుల రాక

వాషింగ్టన్ డిసెం 25

ఐదుగురు అమెరికన్ హృద్రోగనిపుణులు రేపు బైలుదేరి 15 దినాల పాకిస్థాన్ పర్యటనకు వెళ్ళనున్నారు. వీరు బొంబాయి, ఢిల్లీ, కరాచీ, ఢాకాల్లో వ్యాధిగ్రస్తుల చికిత్సకు నవీన పద్ధతుల్ని గురించి ఉపన్యాసాలిస్తారు.

రాకపోకలు

ప్రణాళికా,సంస్థానాధీశాల శాఖామంత్రి డా॥ ఎమ్. చెన్నారెడ్డి డిసెంబరు 28వ తేదీన బయలుదేరి విశాఖపట్నం వెళ్లుతారు. టౌన్‌హాలు, పురపాలక సంఘ కార్యాలయంలో జరిగే ప్రాథమిక పాఠశాల ప్రారంభోత్సవంలోపాల్గొని తిరిగి రాత్రికి రాజధాని చేరుకుంటారు.

ఎగ్జైజ్, మద్యపాన నిషేధము, సాంఘిక సంక్షేమశాఖలమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు జనవరి 1వ తేదీన దవళేశ్వరానికు బయలుదేరి వెళ్లారు. ఎగ్జైజ్ నిబంధనల నిపుణుల కమిటీ సమావేశంలో పాల్గొని తిరిగి జనవరి 4వ తేదీన రాజధాని చేరుకుంటారు.

రేపు సంయుక్త వారం

నసీర్ హుసేన్స్ సంగీతమయ చిత్రం:

ఫిర్ వోహిదిల్ లాయూహూం

(ఈస్ట్‌మన్ కలర్)

తా: జాయ్‌ముఖర్జీ, ఆషాపారిఖ్.

రచన, నిర్మాణం. దర్శకత్వం: నసీర్ హుసేన్.

సంగీతం: ఒ. పి. నయ్యర్. పాటలు: మజ్రూ.

రాయల్ నటరాజ్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

నేటి రాత్రి

అంజలీ పిక్చర్స్

సువర్ణసుందరి

(కొత్త ప్రింటు, తెలుగు)

తా: నాగేశ్వరరావు, అంజలీదేవి, రేలంగి, రాజసులోచన.

ప్యారడైజ్-సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30.

—ఫ్రమియా రిలీజ్.



సాగర్-హైదరాబాద్

2-00, 6-00, 9-30.

శ్రీశాయ్‌టాకీస్-బొల్లారం

ఆటలు: 6-00, 9-30

రేపు సా॥ 2-30 గం॥

గొప్ప విడుదల

ప్రజలనుల కోర్కెపై

5 రీలులు మాత్రమే

రాజు - పేద

—(తెలుగు)—

దర్శకత్వం:

బి. ఎ. సుబ్బారావు

తా: ఎన్. టి. రామారావు, అంజలీదేవి, లక్ష్మీరాజ్యం, రమణారావు, రేలంగి, ఆర్. నాగేశ్వరరావు.

రాజేశ్వర్-సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-15, 9-30

నేటి రాత్రి

ప్రదర్శించబడిన దుస్తుమ్ షారాబ్‌లో పృథ్వీరాజ్ యొక్క విశిష్టపాత్రను అసమానంగా చిత్రీకరించబడినది.

రామ్సే ప్రొడక్షన్స్ (ఇండియా)

సమర్పించు:

రుస్తుమ్ షారాబ్

దర్శకత్వం:

విక్రమ్ బేడేకర్

సంగీతం:

ఎఫ్. యు. రామ్సే

తా: పృథ్వీరాజ్, సురయ్యా, ప్రేమ్‌నాథ్, సజ్జన్, అజాద్, హీరాలాల్, బద్రిప్రసాద్.

ప్యాలెస్ అలంకార్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

అలంకార్‌లో స్త్రీలకు ప్రత్యేక స్థలం గలదు.

-కపూర్‌చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్

అంజలి = సికింద్రాబాద్

బసంత్ = హైదరాబాద్

పదినిన కాంత పిల్లలూరించే మదర్శనడుము, పదునినతొద్ద తిరిగి చూడాలనిపించే మహాధభరాన్నం

'నర్తనశాల'

ప్రతిరోజు 3 ఆటలు:

2-30, 6-15, 9-30.

18 వ వారం!

విశాల్ ప్రొడక్షన్స్:

గురువును మించిన శిష్యుడు

సుభాష్- ముషీరాబాద్

విజయలక్ష్మి- అమీర్‌పేట్

ఆటలు: 6-00, 9-30

8వ వారం!

ప్రభాత్-నిజామాబాద్

—పూర్ణా విడుదల.

39 వ.....వారం.....!

గ్రాండ్

2, 6, 9-45

—ఫ్రమియా విడుదల.

టెండర్ నోటీసు

షక్కరీ నగర్ (సెంట్రల్ రైల్వే) వద్ద మా ఫ్యాక్టరీలో వున్నట్టి దిగువ పేర్కొనబడిన స్క్రాప్‌ను కొనుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

(1) పాత ఎమ్. ఎస్. కంపెయినర్స్, ఎమ్.ఎస్. సెంట్రిఫ్యూగల్ లైనర్లు మొదలగువాటిచే తయారుకాబడిన లైట్ ఎమ్. ఎస్. స్క్రాప్.

(2) కేస్ క్యారియర్ ప్లేట్స్‌గల ఎమ్. ఎస్. స్క్రాప్, ఇంటర్ క్యారియర్ ప్లేట్స్, ఎమ్. ఎస్. ప్లేట్లయొక్క ముక్కలు, పైపులు వగైరా.

(3) మిల్ రోలర్ షెల్స్‌యొక్క మెటీరియల్స్ ఐరన్ స్క్రాప్, సల్ఫర్ స్క్రబ్బర్స్ వగైరా.

కొనదలచినవారు పై స్క్రాప్ వస్తువులను మా షక్కర్‌నగర్ కార్యాలయంలో తనిఖీ చేసుకొని, ప్రతివర్గమునకు విడిగా "యథాతథం" పద్ధతులపైన తమ టెండర్లను 9-1-1964 గురువారం సా॥ 3 గం. వరకు దిగువ సంతకం చేసినవారికి అందజేయవలెను.

1వ అంశమునకు విడిగా స్టాకు చేయబడిన మొత్తానికి మూసిక పద్ధతి లేక లమ్‌సమ్ పద్ధతిన టెండర్ పంపించవలెను. మిగతా రెండు అంశములకు "టన్ను" చొప్పున టెండర్లు యివ్వవలెను.

1వ అంశమునకు రు 75/- మరియు 2, 3 అంశములకు టెండర్ చేసే మొత్తమునకు టన్నుకు రు. 5/- రేటు చొప్పున కోరబడిన డిపాజిట్ పైకము టెండర్‌వెంట జతపరుచవలెను. గెలుపొందిన టెండర్‌దార్లు మామూలు ప్రకారం అడ్వాన్సుగా పైకం చెల్లించి స్క్రాప్‌ను 10-2-64 లోపున ఫ్యాక్టరీ ఆవరణనుండి తీసుకొని వెళ్లవలెను. టెండర్ చేసిన రేటుకు విడిగా అమ్మకం పన్ను ఛార్జీ చేయబడును. ఏ కారణముచూపక ఏ టెండరయిన కొంతభాగం లేక పూర్తిగా అంగీకరించుటకు, నిరాకరించుట మరియు ఏ దరఖాస్తయిన సరియైనట్లుగా తేనియెడల ఏ వస్తువులయిన అమ్మకంనుండి నిలిపి వేయబడును.

ఫతేమైదాన్ రోడ,
హైదరాబాద్ (ఆం. ప్ర)

సేల్స్ ఆఫీసర్
నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

హైదరాబాద్ టెలిఫోన్ డైరెక్టరీ డిశంబర్- 1963

హైదరాబాద్ టెలిఫోన్ డైరెక్టరీ 1963 డిశంబర్- పుస్తకము 31-12-1963 నుండి అమలు జరుగు దానిని 26-12-1963 నుండి ఇచ్చుటకు సిద్ధంగా వున్నది.

చందాదారులు దిగువ కేంద్రముల నుండి తమ వద్ద గల పాత పుస్తకముల మార్చి కొత్త కాపీలను తీసుకోగలరు.

సైఫాబాద్ ఎక్స్ఛేంజి నుండి "3" తో ప్రారంభమయ్యే టెలిఫోన్ నెంబర్లు, గౌలిగూడ ఎక్స్ఛేంజి నుండి "4" తో ప్రారంభమయ్యే టెలిఫోన్ నెంబర్లు, సికింద్రాబాద్ ఎక్స్ఛేంజినుండి "7" తో ప్రారంభమయ్యే టెలిఫోన్ నెంబర్లు.

డైరెక్టరీ కాపీలు మరియు న్యుమెరికల్ ఇండెక్స్ కాపీలు, జి. పి. ఒ. హైదరాబాద్, హెడ్. పి. ఒ. సికింద్రాబాద్, సి. టి. ఒ. హైదరాబాద్ సి. టి. ఒ. సికింద్రాబాద్‌లలో 1-1-1964 నుండి కాపీకి రు. 1-50 న పైన చెల్లించిన అమ్మకమునకు దొరుకును.

డిస్ట్రిక్ట్ మేనేజర్
టెలిఫోన్స్, హైదరాబాద్.

తెలంగాణా నిధుల కేటాయింపులో పక్షపాత వైఖరి

మహబూబ్‌నగర్ జిల్లాపరిషత్తుచే గూడు పుతాణి

(మా ప్ర. వి)

మహబూబ్‌నగర్, డిసెం 25

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తు ఒకటవ స్థాయీసంఘం రోడ్ల నిర్మాణ వివయములో మిక్కిలి పక్షపాత వైఖరి నవలంబిస్తున్నట్లు గత 19 వ తేదీన జరిగిన స్థాయీ సంఘ సమావేశములో సభ్యులు నిశితంగా విమర్శించారు.

తెలంగాణ ప్రాంతీయ సంఘ నిధుల నుండి మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తుకు 1961-62, 1962-63, 1963-64 సంవత్సరాలకు వరుసగా 7లక్షలు, 17 లక్షలు, 20 లక్షలు రోడ్డు పనుల నిమిత్తము కేటాయించబడినవి, మొదటి సంవత్సరము లభించిన 7 లక్షల రూపాయలు పరిషత్తు అధ్యక్ష, ఉపాధ్యక్షులు తమకు సంబంధించిన ప్రాంతాలకు కేటాయించుకున్నారు.

అచ్చంపేట - లింగాల రోడ్డుకు రు. 212000, గోపాల్‌పేట నుండి రేవల్లి రోడ్డుకు రు. 144000. కల్వకుర్తి - నాగర్‌కర్నూలు రోడ్డుకు రు. 22000, దేవరకద్ర - పేరూరు రోడ్డుకు రు. 137000 అంచనావేసి 1961-62 లో లభించిన రు. 7 లక్షలను పూర్తిగా కేటాయించారు. ఈ రోడ్డు పనులపై (మొదటి రోడ్డు వేయటకు) సెప్టెంబరు 1963 వరకు రు. 503 47-40 న. పై. ఖర్చయినది. ఇంకా యెన్నో మైళ్ళ మొరము రోడ్డు వేయాల్సివుంది.

1962-63 లో కేటాయించబడిన రు. 17 లక్షలను కేటాయించు సందర్భమున విమర్శలకు తెరదీసి అని ప్రాంతాలకు క్రమమైన విధంగా కేటాయించారు. ఈ 17 లక్షల నుండి గూడా సెప్టెంబరు 1963వరకు రు. 593889-35 న పై. మాత్రమే ఖర్చు పెట్టబడినవి ఈ17 లక్షల్లో వనపర్తి తాలూకా రోడ్డుకు మొత్తము రు. 150,000 కేటాయించారు. ఇందు వనపర్తి జిల్లాకు రు. 25 వేలు మాత్రమే కేటాయించారు.

1963-64 సంవత్సరానికి మళ్ళీ రు. 20 లక్షలు తెలంగాణా నిధుల నుండి కేటాయిస్తే 1961-62 లో చేపట్టబడి నేటికీ పూర్తికానట్టి మొరం రోడ్లను మెటల్ రోడ్లుగా మార్చేందుకయి రు. 5 లక్షలు కేటాయించారు. రు 9లక్షలు కితముచేపట్టబడినరోడ్లను పూర్తిచేయుటకని ప్రత్యేకించారు. ఇక మిగిలిన 6 లక్షలు పూర్తి జిల్లాలో పంపుణీకావాలి.

గత స్థాయీ సంఘ సమావేశానికై సభ్యుల నాహ్వానించుటలో కొంత గూడుపుతాణీ జరిగింది. సమావేశానికి మూడు రోజులు ముందు మాత్రమే సభ్యులకు ఆహ్వానాలు పంపారు. అట్టి ఆహ్వానపత్రికలు పలువురికి సమావేశ అనంతరం అందినవని, అందువల్ల వారు సమావేశంలో పాల్గొనలేకపోయారని కార్యతత్పరులైన సభ్యులు తమ జీపుజార్ల సహాయంతో ఈ సంవత్సరానికి లభించిన 20 లక్షలను యిష్టానుసారముగా కేటాయించుకున్నారని తెలియచున్నది.

ప్రతిపాది ప్రతివిషయములోనూ ఇలాజరుగుట పరిపాటైందని పరిషత్ సభ్యులు పలువురంటున్నారు. ఇలా పక్షపాత వైఖరివల్ల కొన్ని ప్రాంతాలు పూర్తిగా వెనుకబడిపోవుచున్నవనుటలో సందేహంలేదు.

గత 19 వ తేదీనాడు జరిగిన స్థాయీసంఘ కేటాయింపులను రద్దుపరచి మళ్ళీ పునః కేటాయింపు జరుగకున్నచో జిల్లా పరిషత్తు యింకా పెక్కువిమర్శలకు గురికావల్సివస్తుంది.

ఆర్. టి సి బస్సులను సకాలములో నడుపడంలేదని, నడుపబడుచున్న బస్సుల్లో ప్రయాణి చువారు సమయానికి గమ్యస్థానంచేరే నమ్మకం లేదనిగూడా సభ్యులు విమర్శించారు.

.....

కల్వకుర్తి సహకార మార్కెటింగ్ సంఘం

కల్వకుర్తి, డిసెంబరు 25

స్థానిక సహకార మార్కెటింగ్ సంఘమై రెక్టర్ల ఎన్నిక ఈ నెల 29వ తేదీన జరుగనున్నది.

కావలెను

మహాగు 2 మాసముల కొరకు హైదరాబాద్ లో ఇటీటికి జరిగి ప్రచారం చేయుటకుగాను నవయువకులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. అవసరమైన విద్యాయోగ్యతలు: తెలుగు, ఉర్దు, ఇంగ్లీషులో ధారాళంగా మాట్లాడవలెను. గ్రాడ్యుయేట్లకు ప్రాధాన్యత. వేతనము: నెలకు రు. 175/- మరియు దినభత్యం పూర్తి వివరములతో దరఖాస్తులను గోలకొండ పత్రిక బాక్స్ నెం. 560 కి 4-1-64 లోపు అందునట్లు వ్రాయవలెను.

నేటి రాత్రి

ప్రతివారు అద్భుతంగా పొగడుచున్న అత్యుత్తమ గాథాచిత్రం

నరేష్ సైగల్ సమర్పించు:

ప్యార్ కా బంధన్

కథ, నిర్మాతదర్శకుడు: నరేష్ సైగల్

పాటలు: సాహిర్, సంగీతం: రవి.

తా: రాజ్‌కుమార్, నిషి, నాజ్, కేవల్ కుమార్, ఇందిర, ధుమల్, జానీవాకర్,

లిబర్టీ- బషీర్‌బాగ్, హైదరాబాద్.

ప్రకాష్- మంగల్‌హాట్, హైదరాబాద్.

నేటి నుండి ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

మరియు లక్ష్మి- గుల్బర్గా

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

ప్రాచ్యదేశ విద్వాంసుల అంతర్ జాతీయ మహాసభ

ఢిల్లీలో జనవరి 4 నుండి 10 వరకు జరుపుటకు సన్నాహాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 25

ప్రాచ్యదేశ విద్వాంసుల అంతర్జాతీయ మహాసభ తాలూకా 26వ సమావేశ న్యూఢిల్లీలో 1964 జనవరి 4వ తేదీనుంచి 10వ తేదీ వరకు జరుగుతుంది. ఈ మహాసభ తొలి సమావేశం 90 ఏండ్ల క్రిందట పారిస్ మహానగరములో జరిగింది ఈమహాసభ తాలూకు నిర్వహణ సంఘము ఈ సమావేశము నిమిత్తం విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నది. ఈ నిర్వహణ సంఘానికి ప్రొఫెసరు హుమయూన్ కబీరు అధ్యక్షులుగా ఉన్నారు.

ప్రాచ్య దేశ విద్వాంసుల అంతర్జాతీయ మహాసభ గత సమావేశము 1960లో మాస్కోలోనూ అంతకు పూర్వపు సమావేశం1957లో మ్యూనిచులోనూ జరిగాయి.ఈసంస్థ ప్రారంభ దశలో ఉండగా ఆ యా సమావేశ కార్యక్రమాలలో ఐరోపా దేశాలకు చెందిన విద్వాంసులు మాత్రమే పాల్గొంటూ ఉండేవారు. ఆటుతర్వాత క్రమంగా ఈ మహాసభ కార్యకలాపాలను విస్తృతపరచడం, ఇంకాఎక్కువమంది విద్వాంసులు వీటిలో పాల్గొనే అవకాశం కల్పించడం జరిగింది. న్యూఢిల్లీలో జరుగనున్న సమావేశములో 1 000 మందికిపైగా విద్వాంసులు పాల్గొంటారని భావించబడుతోంది. ఇందులో సుమారుగా 500 మంది విదేశాలకు చెందిన పండితులు. మిగతా 500 మంది పండితులు భారతదేశానికి చెందినవారు.

ప్రాచ్యదేశ విద్వాంసుల అంతర్జాతీయ మహాసభ తాలూకు సమావేశం ఆసియాలో జరగడం ఇదే మొదటి సారి. ఆ నిర్వహణ సంఘం ప్రపంచములో వివిధదేశాలకు చెందిన దాదాపు 9000 మంది విద్వాంసులకు మహాసభ తాలూకు 26వ సమావేశానికి హాజరు కావలసిందిగా కోరుతూ ఆహ్వానాలు పంపింది. ఒక వెయ్యిమందికి పైగా విద్వాంసులు ఈసమావేశంలో పాల్గొనవలసిందిగా కోరుతున్నట్లు తెలియచేశారు. ఈసారి సమావేశంలో ప్రపంచంలో దాదాపు అన్ని దేశాలకుకూడా ప్రాతినిధ్యము కల్పించారు.

నిర్వహణ సంఘం రూపొందించిన కార్యక్రమంలోపదివిభాగాలున్నాయి. అవి ఇవి: ఈజిప్టు దేశానికి సంబంధించిన శాస్త్రాల అధ్యయన విభాగము (సెమిటిక్) భాషల అధ్యయన విభాగం, సిరియా, ఆసియా మైనరుదేశాల (హిట్టైట్)కు సంబంధించిన శాస్త్రాల అధ్యయన విభాగం, కాకసస్ కకేషియన్ శాస్త్రాల అధ్యయన విభాగం. అట్లాంటికు దేశాలకు సంబంధించిన శాస్త్రాల అధ్యయన విభాగం. టర్కీ, ఇరాన్, ఇండియా, ఆగ్నేయఆసియా దేశాలు, తూర్పుఆసియా దేశాలకు సంబంధించిన శాస్త్రాల అధ్యయనవిభాగాలు, ఇస్లాం మత విషయక అధ్యయనం, ఆఫ్రికా దేశాలకు సంబంధించిన శాస్త్రాల అధ్యయన విభాగాలుకూడా ఉన్నాయి.

భారత దేశానికి సంబంధించిన శాస్త్రాల అధ్యయన విభాగాన్ని ఐదు ఉప విభాగాలుగా వర్గీకరించారు. అవి ఇవి. వేద విద్యాధ్యయన విభాగము. పురాణేతి హాస అధ్యయన విభాగము, మతం-తత్వశాస్త్రం,చరిత్ర-సంస్కృతి. ఆధునిక భారతీయ భాషలు - భాషాశాస్త్రాలు అధ్యయన విభాగాలు.

ఒక్కొక్క విభాగం తాలూకు విద్వాంసులు పదిసార్లు సమావేశమై ఏడు రోజులలో మొత్తం 25 గంటల పాటు చర్చలు పరిశీలన జరుపుతారు. భారతదేశంలో కొన్ని విశ్వవిద్యాలయాల ఈ విద్వాంసులలో కొందరికి డాక్టరేట్ (గౌరవ) డిగ్రీలు ప్రదానము చెయ్యడానికి ఉద్దేశిస్తున్నాయి.

సర్వసభ్య సమావేశాలు, పాఠక సమావేశాలు కార నిర్వహణసంఘము ప్రత్యేకముగా "ముస్లిం వ్యక్తులకు వ్యక్తులకు సంబంధించిన చట్టములో మార్పులు"అనే విషయముపైనా"భారతీయ శాస్త్రాలలో ప్రాచ్య భాషా అధ్యయనం" అనే విషయముపైనా రెండు గోష్ఠులు ఏర్పాటు చేస్తున్నది.

భారత రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఈ మహాసభకు ప్రారంభోత్సవము జరుపుతారు. ఆయన ప్రతినిధుల గౌరవార్థం ఒక విందు చేస్తారు. ప్రాచ్యదేశ విద్వాంసుల అంతర్జాతీయ మహాసభ 23వ సమావేశం అధ్యక్షులు ప్రొఫెసరు హుమాయూన్ కబీరు, ఢిల్లీ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ సి. డి. దేశ్‌ముఖ్ కూడా ప్రతినిధులకు విందు చేస్తారు.

ప్రదర్శనలు

ఈమహాసభ సందర్భముగా జాతీయ మ్యూజియము దేశములో అరుదుగా లభించే సుమారు 150 వాత ప్రతులను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేస్తున్నది. ఆయా వాత ప్రతుల తాలూకు వివరాలు పొందుపరుస్తూ ఒక కాటలాగుకూడా ప్రచురిస్తున్నారు. ఇదే సందర్భముగా ప్రాచ్యభాషల అధ్యయనంపై రచింపబడిన వివిధ గ్రంథాలనుకూడా ప్రదర్శించాలని ఉద్దేశిస్తున్నారు. సుమారు 20 భారతీయ, విదేశీ ప్రచురణ సంస్థలు ప్రాచ్యభాషాధ్యయనంపై వెలువరించిన గ్రంథాలు ఈ ప్రదర్శనలో ప్రదర్శింపబడతాయి, ఈ సందర్భముగా పతినిధుల ప్రయోజనార్థము కొన్ని కొత్త పుస్తకాలు కూడా ప్రచురించడము జరుగుతుంది. వీటిలో "భారత దేశములో ప్రాచ్యభాషా అధ్యయనం" "భారతదేశంలో పూర్వకట్టడాలు, మ్యూజియములు" "ఢిల్లీ"-భారతదేశం గురించిన వాస్తవిక వివరాలు"అనేపుస్తకాలుకూడా ఉంటాయి.

సాంస్కృతిక కార్యక్రమాలు

భారతదేశ సాంఘిక, సాంస్కృతిక జీవన వైభవ విశేషాలను ప్రతినిధులకు తెలియచేసేందుకుగాను ఈ మహాసభ సమావేశము సందర్భముగా సంస్కృతంలో కాళిదాస మహాకవి రచించిన "శాకుంతలం" నాటకము ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నారు.

ఇంతేకాక సంగీత నాటక అకాడమీ ఈ సందర్భముగా సుప్రసిద్ధ దక్షిణ భారత నటి బాలసరస్వతి నాట్య ప్రదర్శనం, ఉస్తాద్ వివియత్ ఖాన్ సితార్ వాద్యసంగీత కచేరీ ఏర్పాటు చేస్తున్నది. విదేశీ ప్రతినిధులు ఆగ్రా, మధురవంటి ప్రదేశాలు సందర్శించి రావడానికిగాను ప్రత్యేక రైళ్ళు కూడా వేస్తున్నారు. వివిధ విభాగాల అధ్యక్ష, ఉపాధ్యక్షులు సమావేశానంతరము రెండు వారాలపాటు భారత పభుత్వానికి అతిథులుగా ఉంటారు.

నౌకావాణిజ్యాభివృద్ధి

జర్మనీలో సముద్ర రేఖల పరిశోధనలు

హాంబర్గు, డిసెంబరు 25

పశ్చిమ జర్మనీ రేవులలో పెద్దది హాంబర్గు, జర్మనీ సముద్రరేఖల పరిశోధక సంస్థ కేంద్ర కార్యాలయం కూడా ఇక్కడేవుంది. ఈ సంస్థ ఐరోపామొత్తం మీద ప్రభావమైనది యుద్ధానంతరం మాజీ-జర్మనీకి చెందిన, ఇందుకు సంబంధించిన విభిన్న సంస్థల కార్యాక్రమాలను సమన్వయపరచి, కేంద్రీకరించడానికిగాను దీనిని ఇక్కడ నెలకొల్పారు.

ఈ సంస్థ కార్యాకలాపాలలో- సముద్రపాంతాల సర్వే, అందుకు సంబంధించిన చిత్రపటాలు, చార్టులు తయారు చేయడం, తీర ప్రాంతాలు, సముద్రయాన మార్గాలు, నదీజలాల లక్షణాలు, రేవులు, నౌకాయానపు ఏర్పాట్లు, వార్తా సౌకర్యాలు వగైరాల సర్వేవీని సమాచారంతో పెక్కు పుస్తకాల ప్రచురణకు ఏర్పాటు, ప్రకృతి సిద్ధమైన సంఘటనలు, వాని వివరాలు, భవిష్యత్తులో అలాంటి వానికి అవకాశాలు అంచనావేసి రికార్డు చేయడం, నౌకాయాన సంబంధమైన ముఖ్యమైన వార్తలను రేడియో ద్వారా ప్రసారం చేయడం, జర్మనీ నౌకలలో ఉపయోగించేనౌకాయాన సంబంధమైన యంత్రాల పరిశీలన-వగైరాలు చేరి వున్నవి.

ఈ బాధ్యతల నిర్వహణలో ఈ సంస్థ వారు ఖగోళ, భూగోళ, భూగర్భ, భౌతిక, రసాయనిక, సాంకేతిక కార్యక్రమాలను కొనసాగించవలసి వుంటుంది. మహత్తరమైన ఈ కృషిని సాగించడానికి సుశిక్షితులైన పెక్కుమంది శాస్త్రజ్ఞులు అవసరం. అయితే జర్మనీ విశ్వవిద్యాలయాల్లో సముద్రశాస్త్ర బోధన ప్రత్యేకంగా లేదు. అందువల్ల గణితం, భౌతికశాస్త్రం, రసాయనిశాస్త్రం, ఖగోళశాస్త్రం, భూగణిత శాస్త్రం వగైరా విభాగాలనుంచి ఈ నిపుణులు రావలసివుంది.

ఈ సంస్థవారు "నౌకాయాన గ్రంథాలు" అనేక శీర్షికకింద 1964నుంచి 70కి పైబడిన గ్రంథాలు ప్రచురించారు. భూగోళం, ప్రకృతివిభాగాలు, నౌకాయాన సమస్యలు, రవాణా ఏర్పాట్లు, వార్తాసౌకర్యాలు వగైరాలను గురించి మరెక్కడా లభించనంత సమాచారం వీనిలో లభిస్తుంది. ఈ సమాచారంలో హెచ్చుభాగం విదేశ సముద్రతీరాలకు సంబంధించినది విరివిగా వుంది. అందువల్ల జర్మనీలోనే కాక, విదేశ నౌకాయాన నిపుణులకు కూడా ఈ గ్రంథాలు ఎంతగానో ఉపయోగపడగలవు. ఈసంస్థవారు"వారం వారం నావికులకు వార్తలు" అనే కరపత్రాన్ని ప్రచురిస్తారు. పైన వివరించిన గ్రంథాలలో శీఘ్రాతి శీఘ్ర సమాచారాన్ని బట్టి జరుగవలసిన సవరణలు, చేర్పులు దీనిలో ఉటాయి. అలాగే "నౌకాయాన హెచ్చరికలు" అనేకరపత్రంద్వారా జర్మనీలోను, తదితర సముద్రమార్గాలలోను వచ్చిన ముఖ్యమైన మార్పులను వివరిస్తారు.

జర్మనీ కోస్తాజలాలు, వాని ప్రవేశ మార్గాలు, దూరాన చేపలు పట్టే సముద్రజలాలనుకూడా ఈసంస్థవారు నిర్ణీతమైన సమయాలలో సర్వేచేస్తారు అందుకుగాను వీరికి "గాస్" అనే పరిశోధకనౌక, మరిమూడు సర్వేనౌకలు రెండు సహాయక నౌకలువున్నాయి. వీటి సర్వేలు ఆధారంగా చార్టులు తయారుచేస్తారు జర్మనీ సముద్రజలాలకు సంబంధించినవి, ఇలాటివి 300 పైగా తయారుచేశారు. జర్మనీ నౌకాయానాలకు, దూర సముద్రతీరాలకు సంబంధించినవి మరి 640 నూఫీపటాలనుకూడా వీరు సమకూర్చారు. వీని ముద్రణకు అవసరమైన, ఆధునికమైన అచ్చుయంత్రాలయంకూడా ఈసంస్థకు వుంది.

సముద్రంలో ప్రవాహాల తీరు, నీటి మట్టాల మార్పు, ఆటలు, ఆటు-పోటులు, జలాలలోని రసాయనిక పదార్థాలు వగైరాలను కూడా ఈ సంస్థ పరిశీలిస్తుంది. అంతేకాదు. జర్మనీజలాలలో మంచుకట్టే పరిస్థితులు, అలల వేగం, వాతావరణ సంబంధమైన మార్పులు వగైరాలు కూడా వీరు సేకరించిపాలీనా-నౌకాయాన,ఖగోళ సమాచార గ్రంథం కూడా ప్రచురిస్తారు.

జర్మనీ మొత్తమీద ఎక్కడాలేని నౌకాయాన సంబంధమైన గ్రంథాలయం ఈ సంస్థలో వుంది. గత నూరు సంవత్సరాలుగా దీనిలో 80 వేల గ్రంథాలు చేరాయి. నౌకాయాన సంబంధమైన సాహిత్యంలో నూటికి 75 వంతులు దీనిలో చేరింది. దీనికి 1600 పత్రికలు కూడా వస్తాయి. పెక్కు అంతర్జాతీయ శాస్త్రజ్ఞాన సంఘాలలో ఈ సంస్థకు ప్రాతినిధ్యం వుంది. విదేశాలలోని తన సోదర సంస్థలతో నిత్య సంబంధాలు కలిగివుంది. మొనాకోలో జరిగే ప్రతి అంతర్జాతీయ సముద్రయాన సభలోను ఈ సంస్థపాల్గొన్నది

(యు.పి ఎస్)

.....

అంతర్జాతీయ జీవన విధానాలపై గోష్ఠి

హైదరాబాద్‌లో నేటినుండి 28 వరకు

హైదరాబాద్, డిసెం 25

అంతర్జాతీయ జీవనవిధానాలలో ప్రయోగంచేసే కార్యకర్తలు మరియు స్థానిక ప్రతినిధుల తొలి అఖిలభారత గోష్ఠి ఈనెల 26 నుండి 28 వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలో జరుగుతుంది. మనదేశపు వివిధ భాగాలనుండి ఈ గోష్ఠిలో 20 మంది డెలిగేట్లు పాల్గొంటారు.

.....

లారీ నదిలోపడి 15 గురి మృతి

లిమా, డిసెం 25

పెరూ కార్మికులు ప్రయాణము చేస్తున్న ఒక లారీ 100 మీటర్ల ఎత్తు నుండి ఒక నదిలోకి కూలి పడిన దుర్ఘటనలో 15 మంది కార్మికులు చనిపోయారు.

పెరూ దక్షిణ ప్రాంతంలో కజ్కో రాష్ట్రంలో ఈ ప్రమాదం సంభవించినది.

(మొదటిపేజీ తరువాయి)

కంగా విదేశీ సహాయంపైనే ఆధారపడకుండా ఉండాలన్నారు.

రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి క్లిష్టమవుతున్నదృష్ట్యానూ, నీటి పారుదల, విద్యుచ్ఛక్తి వంటి ప్రధాన రంగాల ప్రాముఖ్యం పెరుగుతున్నదృష్ట్యానూ, ప్రస్తుతం రాష్ట్రాలు వహిస్తున్న భారాన్ని కేంద్రం యెక్కువగా పంచుకోవాలి.

ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన ప్రధాన రంగాలన్నింటిలో సమన్వయాన్ని ఎంత సమర్థవంతంగా సాధించగలుగుతామో, దానిపై చతుర్థప్రణాళిక విజయం ఆధారపడింటుందని శ్రీ కృష్ణమాచారి అన్నారు.

వ్యవసాయోత్పత్తిని తీవ్రతరము చేయడానికి ప్రణాళికలో అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని టి. టి. కె. తెలిపారు.

అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో పారిశ్రామికీకరణ ప్రధాన పాత్రను నొక్కివెచ్చుతూ, మౌలికమైన పరిశ్రమల అభివృద్ధికి పెట్టుబడి పెట్టాలని అన్నారాయన. అన్ని సరుకులను ఉత్పత్తి చేసేపరిశ్రమలను దేశంలో నెలకొల్ప వలసిన ఆవశ్యకత ఉందని అన్నారు.

సమావేశానికి 190 మంది ప్రముఖులు

దేశంలోని మూడు ప్రముఖ ఆర్థిక సంఘాల వార్షిక సమావేశాలు నేడిక్కడ ప్రారంభమైనవి. నాలుగు రోజులపాటు జరిగే ఈ సమావేశాలకు ప్రముఖ ఆర్థికవేత్తలు, గణాంక వేత్తలు, సమాజ శాస్త్రవేత్తలు వందమందికి పైగా హాజరవుతున్నారు. చతుర్థ పంచవర్ష ప్రణాళిక రచనపట్ల తమ అభిప్రాయాలను కేంద్రీకరించవలసినదిగా ఈ సమావేశాన్ని ప్రారంభించిన ఆర్థిక మంత్రి టి. టి. కె. విజ్ఞప్తి చేశారు.

పెక్కు వర్తమాన విషయాలనూ ప్రజాస్వామిక సోషలిజానికి సంబంధించిన ఆర్థికాంశాలు, వ్యవసాయాభివృద్ధి, ధరలు, కార్మిక మరియు పారిశ్రామికోత్పత్తి, పారిశ్రామిక వేతనాల స్వరూపము- ఈ సమావేశాలు చర్చిస్తాయి.

ఉన్నధికారాకార సంఘం ఏర్పాటు చేయాలి

డాక్టరు (కాను కలకత్తా విశ్వవిద్యాలయం) ఆర్థిక సమావేశములో అధ్యక్షోపన్యాసముచేస్తూ ఉద్యోగాలు, ధరలు, పెరుగుల ప్రభావానికి ప్రత్యేకంగా సంబంధించి భారతద్రవ్య మరియు పరపతివిధానపనితీరును విచారణ చేయడానికి ఉన్నతాధికార సంఘం ఏర్పాటు చేయాలని కోరారు. అధికార ద్రవ్య విధానాన్ని రూపొందించడానికి అత్యవసరమైన అట్టి విచారణ 30ఏళ్ళుగా జరగడంలేదని ఆయన అన్నారు.

అతిగా విటమినుల వాడకం

పిల్లలకు తీవ్రమైన అనారోగ్యం

హాంబర్గు, డిసెం 25

సామాన్య ప్రజలు "అవి ప్రమాదం చెయ్యవు" అనే నమ్మకంతో పెక్కు విటమినులు మింగుతారు. డాక్టర్లు కూడా వరుసగా విటమినులవాడకం అవసరమని చెబుతారు. ఫలాలు, కూరగాయలు వగైరాలలో ప్రకృతి సిద్ధమైన విటమినులు లభించినా, చాలామంది అనేక రకాల విటమినుల మాత్రలు కూడా వేసుకుంటూ వుంటారు. ప్రకృతి సిద్ధంగా లభించే విటమినుల స్థానాన్ని కృత్రిమంగా తయారు చేసే విటమినులు భర్తీ చేయలేవని పశ్చిమ జర్మనీ ప్రసిద్ధ ఆహార పరిశోధకుడు డా॥ హెచ్. హోస్టీ తొలి హెచ్చరిక చేసిన తరువాత, పెక్కుమంది నిపుణులు కూడా ఈ మధ్యనుంచి ఇలాంటి హెచ్చరికలు చేస్తున్నారు. "ఎ" విటమిను, "డి" విటమినులను మితిమించి తీసుకొనడానికి అభ్యంతరం చెబుతున్నారు.

పసిపాపలకు, చిన్నపిల్లలకు "ఎ", "డి" విటమినులు చాలా అవసరం. పిల్లలకు ఇచ్చే మామూలు ఆహారంలోనూ క్యారెట్ వగైరాకూరగాయల్లోను ఈ విటమినులు ఎక్కువగా వుంటాయి. చాలామంది తల్లులు డాక్టర్ల సలహాను కూడా కాదని ఈ రకం కూరగాయలను పిల్లలకు పెడతారు. అంతేకాదుకాడ్‌లివర్ ఆయిల్, విటమిను. బిళ్ళలు, అరకులు కూడా పోస్తారు. మూను బొన్సుల క్యారెట్ దుంపలలో ఆరు నెలల వయస్సు వారికి అవసరమైన దానికంటె ఆరురెట్లు అధికంగా విటమినులు వుంటాయి. అందువల్లనే జర్మనీ ఆహార సంఘం వారు ఆరు నెలలలోపు పిల్లలకు అదనముగా విటమినులు తినిపించవద్దని చెప్పారు.

ఆదే పనిగా విటమినులు మెక్కించినందున పెక్కుమంది చిన్న పిల్లలకు ఆరోగ్యం చెడుతుంది. కొందరికి దురదలు పుట్టినాయి. కొందరివిరిట్టతలలు అయినవి. కొందరిలో పెరుగుదల ఆగిపోయి రోగగ్రస్థులైనారు. తమ వయస్సు వారికంటె పొట్టివారుగా వుండడమే కాక, నడవడం-పరుగెత్తడం అనేది వీరికి బాధాకరంగా తయారైనది. ఇలాంటి వారికి "ఎ" విటమిను ఇవ్వడం నిలిపివేసినా లాభంలేదు. కారణంతెలియని పెక్కు రోగాలపుట్టుక-అతిగా విటమినులు తీసుకోవడంతో ఇటువంటి సంబంధం కలిగివుండవచ్చునని చాలామంది డాక్టర్లు విశ్వసిస్తున్నారు.

ఈ ఏడాది మన్‌స్టరులో జరిగిన జర్మనీ ఆహార సంఘసమావేశములో కూడా విటమినుల పరమరహస్యము ఇంకా కనుగొనవలసివున్నదని ధృవపడింది. మానవ శరీరానికి విటమినుల అవసరం ప్రాధాన్యత ఎంతగావున్నదనేది ఇంకా పూర్తిగా స్పష్టపడలేదు. విటమిను "ఎ", విటమిను "డి" ప్రభావాలు హెచ్చుగా వుంటాయని చిరకాలముగా తెలిసివున్నప్పటికి, వీని వాడకంలో మంచికీ-చెడ్డకూ మధ్య హద్దు ఏమిటో ఇప్పటికి తెలియదు.

....— [యు. పి. ఎస్.]

ఆయూబ్ ఖాన్ సమర్థన

ఢాకా, డిసెం 25

పాకిస్తాన్‌లో ఉన్న ప్రస్తుత ప్రభుత్వం పార్లమెంటరీపద్ధతి ప్రభుత్వం కన్నా బాగున్నదని అధికార ముస్లిం లీగ్ గ్రూపు సమావేశంలోపాల్గొన్న అధ్యక్షులు ఆయూబ్ ఖాన్ తెలిపారు.

ముస్లింలీగ్ కన్వెన్షన్ పక్షపు గ్రూపుకు తమను అధ్యక్షులుగా ఎన్నుకున్న సందర్భంలో ఆయూబ్ ఖాన్ ప్రసంగిస్తూ అమెరికాలోని అధ్యక్ష పద్ధతి ప్రభుత్వంలో గూడా పెక్కు విషయాలలో దూరదృష్టి విస్మరించినదని, ఇప్పటికయినా అధ్యక్ష పాలన ప్రభుత్వం అవరణకోసంగా ఉన్నదా? లేదా అనువిషయమైనా దీనిలో గూడా ఈ మధ్య అభివృద్ధి కర్మ బయలుదేరిందని తెలిపారు.

అరేబియా సముద్రానికి అభిముఖంగా బొంబాయిలో ప్రఖ్యాతమైన ఒక నూతన భవనం లేచింది. దాని పేరు 'యోగక్షేమ' - యోగక్షేమ మనగా సంస్కృతంలో శ్రేయస్సు అని అర్థము. ఎల్.ఐ.సి. నూతన కేంద్ర కార్యాలయానికి తగిన పేరు. 1963 డిశంబరు 26 తేదీ గురువారంనాడు ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ దీనికి ప్రారంభోత్సవం చేస్తారు. ఈ సమయంలో అంతటా ఎల్.ఐ.సి. పట్టాదారులు మా ఆనందంలో పాల్గొంటారనే ఆశిస్తాం. ఎందువల్లనంటే 'యోగక్షేమ' ఆరంతస్థుల సుందరమైన కట్టడమేకాదు— భారతదేశంలో జీవిత బీమా భవిష్యత్తును గురించిన కార్పొరేషనువిశ్వాస ప్రకటన. లక్షలాది ప్రజల భవిష్యత్తును కాపాడే సంస్థ స్థిరత్వానికి సాక్షి.

ఎల్.ఐ.సి.-ప్రగతి పథాన మీ సహవాసి



రేపు మధ్యాహ్నం 12-30 కు గొప్ప విడుదల

బ్రాడ్వే పిక్చర్స్ వారి

* ఫౌలాద్ *

(రంగులో కొంతభాగము)

తా॥ దారాసింగ్, ముంతాజ్, మినూముంతాజ్, కింగ్‌కాంగ్.

దర్శకత్వం: మహమ్మద్ హుస్సేన్.

సంగీతం: జి. యస్. కొహిలి,

నౌరంగ్ హైద్రాబాద్ మనోహర్ సికింద్రాబాద్

రేపు, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

ప్రకాశ్ పిక్చర్స్ రిలీజ్.

Edited Printed and Publishedby N. NarothamReddy M.A. for the GolkondaPublications Ltd at Golkonda Printing Press, Hyderabad A P.